**అల్లాహ్, అతని దూతలు దైవ ప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి, సౌభాగ్యములతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి.**

అందరిలో అత్యున్నతుడు, సర్వ మానవాళికి శ్రేష్టుడు, అందరి కన్న ఉత్తముడైన దైవ జ్ఞానినని మనము పొందితిమి. వారి నామమే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. అల్లాహ్, అతని దూతలు దైవ ప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి, సౌభాగ్యములతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి. పవిత్ర ఖుర్ఆన్ విపులీకరించి వివరించని జాతుల ప్రముఖుల చర్చను వీడి కేవలం పవిత్ర ఖుర్ఆన్‌లో చర్చించబడిన ప్రవక్తలను గూర్చి మేము అభిప్రాయములను తెల్పుచున్నాము. అనగా హజ్రత్ మూసా, హజ్రత్ దావూద్, హజ్రత్ ఈసా అలైహిస్సలాతు వస్సలాం మరియు ఇతర ప్రవక్తలు. నేను అల్లాహ్ ప్రమాణా పూర్తిగా తెల్పునది ఏమనగా:- ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచములో ఆవిర్భవించనిచో మరియు పవిత్ర ఖుర్ఆన్ అవతరించనిచో ఏ శుభములను మేము తిలకించితిమో వాటిని మేము స్వయముగా తిలకించలేక పోవుదుము. అంతేగాకా గతించిన ప్రవక్తల సత్యము కూడ మనపై సందేహస్పదముగానే యుండేది. ఎందులకనగా కేవలం కథనాల ఆధారముగా వారి యదార్థము తెలియదు. అంతేగాకా ఆ కథనాలన్నియు కల్పితములై యుండవచ్చును. అదే విధముగా వారికి సంబంధించిన మహిమలన్నియు అతిశయోక్తులై ఉండవచ్చును. ఎందులకనగా వాటి ఆనవాళ్ళు నేడు లభించుట లేదు. అంతేగాకా ప్రాచీన గ్రంథముల నుండి అల్లాహ్ చిరునామ కూడ లభించుట లేదు. అదే విధముగా అల్లాహ్ తాలా మానవులతో సంభాషించునను విషయం ఖచ్చితముగా నిర్ధారించుకోకుంటిమి. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆవిర్భావంతో ఆ కథనాలన్నియు యదార్థ రూపమును దాల్చినవి. కావున నేడు అల్లాహ్ సంభాషణ అనగానేమి?, అల్లాహ్ సంకేతములు ఏ విధముగా బహిర్గతమగును?, దుఆలు ఏ విధముగా స్వీకరించబడుతాయి? అను విషయాలను మేము మాటల ద్వారనే గాకా స్వీయ అనుభవముతో బాగుగా తెలుసుకొంటిమి. మేము ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించడం వలనే ఈ విషయములను తెలుసుకుంటిమి. అంతేగాకా ఇతర జాతుల వారు కథనాలుగా పేర్కొనువాటిని మేము పరీక్షించితిమి. మొత్తమునకు మేము అల్లాహ్‌ను తలపించు ఒక దూత దరి చేరితిమి. ఒకరు ఇట్లు వ్రాసిరి:

ముహమ్మదే అరబి ఇరులోకములకు చక్రవర్తి!
వారి లోకమునకు ద్వారపాలకులుగా దైవదూతలుండిరి!!
వారిని దైవమని సంభోదించలేము గాని!
వారి స్వరూపములో దైవరూపమున్నదని సంభోదించగలము !!

దేహములకు సూర్యుని వలే, సజ్జనుల జీవనములకు కాంతిని ప్రసాదించే మహా ప్రవక్త అనుసరణ భాగ్యము మనకు నొసంగిన అల్లాహ్‌కు ఏ వచనములతో మనము కృతజ్ఞతలు తెలుపగలము. వారు అంధాకారములో ప్రత్యక్షమై తమ కాంతి కిరణాలతో ప్రపంచమును ప్రకాశింపజేసిరి. అరబ్బు ప్రాంతము నుండి విగ్రహారధనను వైదొలగించు నంత వరకు వారు (స) అలసి పోలేదు, విసిగి పోలేదు. తమ సత్యమునకు తామే ఒక ప్రమాణికం. ఒక స్వచ్ఛమైన, నిర్మలమైన నది మలిన వస్త్రములను శుభ్రపర్చినట్లు వారి సత్య అనుసరణ మానవునిని పరిశుద్ధ పరుచును. నిర్మల హృదయంతో మా వద్దకు వచ్చిన వారిలో ఈ కాంతిని తిలకించనిదెవరు?, సదుద్దేశముతో ఈ ద్వారమును తట్టిన వారిలో వారి కొరకు ఈ ద్వారము తెరువబడని వారెవ్వరు?. కాని విచారము! మానవులందరు నీచమైన జీవితమును ఆకాంక్షించే వారే తప్ప తమలో ఈ కాంతిని లీనం చేసుకోవాలని ఎవరు కోరుకోవడం లేదు.

**(చశ్మయే మాఅరిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 301-303)**

✡✡✡

# విషయ సూచిక


| | |
|---|---|
| పరిచయం & విషయ సూచిక | 1 |
| సంపాదకీయం | 2 |
| పవిత్ర ఖుర్ఆన్ | 3 |
| హదీస్ | 4 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 5 |
| హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా ఖాదియాన్ జల్సా ముగింపు ప్రసంగం . | 6 |
| ఉర్దు నజం ( పద్యము) (హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహ్) | 13 |
| ఆణి ముత్యాలు | 13 |
| అల్లాహ్ ప్రమాణం (పుస్తక ప్రకటణ) రచన : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 13 |
| ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (నీతి, నిజాయితి రూపంలో) ఉపన్యాసకులు : ముహమ్మద్ ఇనాం ఘోరి గారు, (నాజిర్ ఆలా ఖాదియాన్ ) | 14 |
| ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (శత్రువులతో వారి సత్ప్రవర్తన ప్రత్యేకంగా ప్రవక్త అవమానితులతో) ఉపన్యాసకులు: మౌలానా ముహమ్మద్ హమీద్ కౌసర్ గారు | 20 |
| ఉర్దు నజం ( పద్యము) | 24 |
| జల్సా సాలానా ఖాదియాన్ 2017 ప్రకటణ. | 24 |

## సంపాదకీయం :

### ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశము

======== ========

అల్లాహ్ తాలా అతని దూతలు దైవప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి సౌభాగ్యాలతో వర్థిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి.

(అల్ అహ్జాబ్: 57)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.

అల్లాహ్ తాలా మార్గదర్శనమే లేకపోతే ఈ ప్రపంచములో మానవ జీవనము సన్మార్గములో సవ్యంగా సాగడం సాధ్యపడేది కాదు. మానవునికి సన్మార్గం చూపడం కోసం అల్లాహ్ తాలా తన గ్రంథమును అవతరింపజేసినప్పటికి ఆ గ్రంథములోని ఆదేశాలను నిర్దేశాలను విపులీకరించి వాటికనుగుణంగా తమ వ్యక్తిగత జీవితమును గడిపి, దైవానుగ్రహముతో తాము స్థాపించినటువంటి సమాజాన్ని సవ్యంగా నడిపించడం కోసం, ప్రవక్తలను, సందేశహరులను, మహాపురుషులను, యుగ పురుషులను అవతరింప జేయడం జరిగినది.

దైవాదేశములను క్రియారూపకంలో ఆచరించి చూపే శక్తి సామర్థ్యములు ఈ సృష్టిలో కేవలం మానవునికి మాత్రమే ఉన్నాయి. అందుచేతనే అల్లాహ్ తాలా మానవ అవసరాలకు వారి స్వభావం, ప్రవృత్తి ఉద్రేకాలు, ఉద్వేగాలు, మొ॥ లగు అంశాలకు అనుకూల గుణములున్న మానవునినే ఆది నుండి ప్రవక్తగా నియమించి వారిని ఆదర్శ ప్రియులుగా, ఆచరణయోగ్యులుగా పేర్కొనడం జరుగుచున్నది.

మానవ చరిత్ర ఎంత పురాతనమైనదో ప్రవక్తల ఉనికి కూడ అంతే ప్రాచీనమైనది. మానవుడు ఈ భూమండలంపై కాళు మోపినప్పటి నుండి ప్రవక్తల పరంపర కొనసాగుతూనే వున్నది. ప్రతి జాతి, ప్రతి కులం, ప్రతి దేశంలో ప్రవక్తలు అవతరించి వారి వారి భాషలలో వారి వారి జాతులకు, వారి వారి కులములకు దైవవాణి ఆధారముగా సంబోధించడం జరిగినది. అందులకు ఉదాహరణగా హజ్రత్ ఆదం అలైహిస్సలాం మొదలు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వరకు కొనసాగిన పరంపరయే నిదర్శనం.

ఇందుమూలముగనే సృష్టికి తల మానికమైన మానవ జాతి నుండి ప్రవక్తల పరంపరను కొనసాగించిన విషయమును అల్లాహ్ తాలా ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా వివరించడం జరిగినది.

అల్లాహ్ తాలా యావత్ ప్రపంచము నుండి హజ్రత్ ఆదంను, నూహ్‌ను, ఇబ్రాహీమ్ కుటుంబమును, ఇమ్రాన్ కుటుంబమును (దైవ దౌత్యం కోసం) ప్రత్యేకముగా ఎన్నుకున్నాడు, వారిలో కొందరు కొందరి సంతానం. దేవుడు సమస్తం వినేవాడు, సర్వం ఎరిగినవాడు.

(ఆలె ఇమ్రాన్ : 33-34)

అట్టి వారిలో సర్వోన్నత, ప్రవక్తల నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రపంచ మానవులంత నాగరికత రీత్యా ఒకే సమాజముగా రూపొందుతున్న తరుణంలో అవతరించి ప్రపంచ నలుమూలలకు ఏకేశ్వరుని ఆరాధనతో పాటు ఇస్లాం యొక్క ఉత్తమమైన ఉన్నతమైన విద్యను వారి పరిశుద్ధమైన శక్తి సామర్థ్యములతో అతి తక్కువ కాలంలో వ్యాపింపజేసిన మహోన్నతుడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా పదవిని మరియు బాధ్యతలను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా సూచించడం జరిగినది.

విశ్వాసులలోనే ఒకరికి సమున్నతస్థాయిని కల్పించి ప్రవక్తగా పంపి, అతనిచే సూక్తులను వారి కొరకు చదివించి, వారిని పవిత్రీకరించి వారికి పవిత్ర గ్రంథమును బోధించి, వారికి జ్ఞానమును అందించి అల్లాహ్ గొప్ప ఉపకారమునే చేసెను. ఇంతకు పూర్వము వారందరు నిశ్చముగా దిక్కుతోచని స్థితిలో నుండిరి.

(ఆలె ఇమ్రాన్:165)

అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణను గూర్చిన ముఖ్యోద్దేశాలను ఖుర్ఆన్ మజీద్‌లో జుమా అధ్యాయముతో పాటు అనేక చోట్ల కూడ పేర్కొనడం జరిగినది. ఈ విధముగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను క్షుణ్ణముగా పరిశీలించినట్లయితే వారు కేవలం మనకు దైవవాణిని అందజేసే సందేశహరునిగానే కాక, దాని వ్యాఖ్యానకర్తగా, గురువుగా, బోధకుడిగా మరియు దైవాదేశములను ఆదేశించే అధికారిగా దైవ శాసనములకు అనుగుణముగా తీర్పు చెప్పే న్యాయాధిపతిగా, మానవ జీవితంలో మానసిక ఆధ్యాత్మిక పరంగా మంచి శిక్షణను ఇచ్చే పవిత్ర శిక్షకుడిగా దర్శనమిస్తూ వారి జీవితమునే మనకు "ఆదర్శప్రాయముగా" అందజేయడం జరిగినది.

ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగినది.

అల్లాహ్‌తో, పరలోక దినముతో కలియు నమ్మకమున్న వారి కొరకు, అల్లాహ్‌ను చాలా స్తుతించు వారి కొరకు, అల్లాహ్ ప్రవక్త వద్ద ఒక ఉత్తమ నిదర్శనము గలదు. (వారు దానిని అనుసరించవలెను)

(అల్ అహ్జాబ్ : 22)

అల్లాహ్ తాలా తమ దైవదౌత్యం కొరకే ప్రవక్తలను సృజనాత్మకముగా తయారు చేయడం జరుగుతుంది. కావున వారికి అత్యంత పరిశుద్ధమైన స్వభావమును అనుగ్రహించడం జరుగుతుంది. వారు సాధారణ మానవుని వలె కన్పించినప్పటికి వారు పరిణతి చెందిన మహోన్నతులు, సత్యాసత్యములో విచక్షణ చేయగల ప్రకృతి సిద్ధమైన లక్షణంతో పాటు శారీరకముగా, మానసికముగా, ఆధ్యాత్మికముగా పరిపూర్ణులు, అందువలనే అల్లాహ్ తాలా వారి ఈ ప్రవృత్తిని వృద్ధి పరుస్తు జ్ఞాన, మార్గదర్శన, నిర్ణయ మొ॥ శక్తులను స్పష్టం చేసే కాంతిని విశేష గుణముగా ప్రసాదించడం జరుగుతుంది.

అందులకే వారు ఈ కాంతి ద్వారా యదార్థాన్ని వీక్షించి నిజాన్ని గ్రహించి, జీవనపు అవకతవకల గజిబిజిలో మానవులకు సన్మార్గం చూపుతు దైవదౌత్య కార్యభారాన్ని సవ్యంగా నిర్వహించగలుగుతు దైవ గ్రంథ ఉద్దేశాన్ని ప్రజలకు సక్రమముగా తెలియజేస్తూ దైవానుసారం జనుల స్వరూప స్వభావాల్ని చక్కదిద్దుతూ సత్యసమాజాన్ని నెలకొల్పుతు ఎన్నో మహత్తర కార్యాలను చేసి చూపుతారు.

ఈ భూమండలం పైన కొనసాగిన ప్రవక్తల పరంపరలో ఇప్పటి వరకు అత్యంత కాంతిని దైవం నుండి పొందిన ప్రవక్త కేవలం మహనీయుడైన ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. అందు చేతనే అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో వీరిని గూర్చి "నూరున్ అలా నూర్" అనే బిరుదుతో స్మరించడం జరిగినది. అంతేకాకుండా ఈ కాంతితో అసంఖ్యాక కాంతిలీనే దివిటలను కూడ తయారు చేసే శక్తి సామర్థ్యములు మన ప్రవక్త గారికి ఉన్న విషయం. అందులకే వారి సమాజం నుండి ఎవరైన కూడ వారిని సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించినట్లయితే అందుకు ప్రతిఫలముగా ఆ దివ్యమైన కాంతి నుండి కొంత మేరకు ప్రసాదముగా లభించును కూడ. ఇట్టి ఘనత నేటి వరకు కేవలం ఇస్లాంను స్థాపించిన మహాఘనుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికే దక్కడం విశేషం.

ఇందుమూలముగా అల్లాహ్ తాలా దివ్యఖుర్ఆన్ గ్రంథములో ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెలియజేసెను.

అల్లాహ్‌కు, అతని ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ అనుగ్రహమును పొందిన వారిలో ఒకరగుదురు. అట్టి అనుగ్రహమును పొందినవారు ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసికొన్నవారు, ధర్మమూర్తులు. వీరే పరమ స్నేహితులు. ఇది అల్లాహ్ అనుగ్రహము. అల్లాహ్ సర్వజ్ఞుడు. (అన్నిసా : 70,71)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను పాటించుచు ఇస్లాం శాంతి సందేశాన్ని ప్రపంచ నలు మూలలకు అందించే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! (ఆమీన్.)

☼☼☼

# పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కీర్తి, ప్రతిష్టలు

## పవిత్ర ఖుర్ఆన్‌లో ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నామము.

వారి (అ) కన్న పూర్వము అవతరించిన ప్రవక్తలందరు పరమపదించారు. ఖలా అనే పదము బూత కాలమును గూర్చి ఉపయోగించినచో దాని అర్థం మరణించడం. కావున ఒకవేళ ఈసా అల్లాహ్ ప్రవక్తయే అయినచో తప్పకుండా మరణించి ఉంటాడు.

❁ ما كان محمد ابا احد من رجالكم ولكن رسول الله وخاتم النبين وكان الله بكل شيء عليما (الاحزاب:41)

**అనువాదము:** ముహమ్మద్ మీ (వలెనున్న) పురుషులలో ఎవరికి తండ్రి కాడు. అతడు అల్లాహ్ ప్రవక్త, సందేశహరులందరిని ధృవపర్చునట్టి వాడు. వాస్తవానికి అల్లాహ్ సర్వజ్ఞుడు.

❁ والذين امنوا وعملوا الصلحت وامنوا بما نزل على محمد وهو الحق من ربهم كفر عنهم سياتهم واصلح بالهم

**అనువాదము:** ప్రజలలో విశ్వసించిన వారిని, సత్కార్యములు చేయు వారిని, ముహమ్మద్‌పై అవతరించిన గ్రంథమును విశ్వసించు వారిని, వాస్తవానికి ఆ గ్రంథము వారి సంరక్షకుని నుండి పరిపూర్ణమైన సత్యాతో కూడినది. వారి లోపాలన్నింటిని అతడు దూరం చేయును, వారి స్థితిగతులను చక్కదిద్దును.

❁ وما محمد الا رسول قد خلت من قبله الرسل افاين مات او قتل انقلبتم على اعقابكم ومن ينقلب على عقبيه فلن يضر الله شيئا وسيجزي الله الشكرين (آل عمران:145)

**అనువాదము:** ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వము మరణించిరి. అతడు మరణించినను, లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ది చెప్పి వెనుకకు మరలుదురా?. వెనుకకు మరలినవాడు అల్లాహ్కు ఎన్నడు ఎట్టి నష్టము కల్గించలేడు. కృతజ్ఞతా బద్ధులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

**విశ్లేషణ:** ఈ సూక్తిలో నిశ్చయముగా హజ్రత్ ఈసా (అ) మరణంను గూర్చి తెలుపబడినది. అనగా ముహమ్మద్ కూడ ఒక ప్రవక్త, ప్రవక్తను మించిన వారెవరు లేరు. వారి (స) కన్న పూర్వము అవతరించిన ప్రవక్తలందరు పరమపదించారు. ఖలా అనే పదము బూత కాలమును గూర్చి ఉపయోగించినచో దాని అర్థం బాట సారులు ప్రయణించినటు వంటి ప్రయాణం కాదు. ఇక్కడ గడిచిపోయారనగా మరణించడం. కావున ఒకవేళ ఈసా అల్లాహ్ ప్రవక్తయే అయినచో తప్పకుండా మరణించి ఉంటాడు.

❁ محمد رسول الله والذين معه اشداء على الكفار رحماء بينهم تراهم ركعا سجدا يبتغون فضلا من الله ورضوانا سيماهم في وجوههم من اثر السجود ذلك مثلهم في التورىة ومثلهم في الانجيل كزرع اخرج شطئه فازره فاستغلظ فاستوى على سوقه يعجب الزراع ليغيظ بهم الكفار وعد الله الذين امنوا وعملوا الصلحت منهم مغفرة واجرا عظيما (الفتح:30)

**అనువాదము:** ముహమ్మద్ రసులుల్లాహ్ అతనితో నున్న వారు అవిశ్వాసుల పట్ల చాలా కఠినులు, పరస్పరము అపార దయామయులు, వారిని నీవు రుకూ చేయుచు, సాష్టాంగము చేయుచుండగా చూచెదవు. వారు అల్లాహ్ తోనే అనుగ్రహమును, ప్రీతిని యాచింతురు. సాష్టాంగముల ప్రభావము వలన వారి ముఖములపై వాటి గుర్తుండును. తౌరాత్‌లో నున్న వారి ఉదాహరణ ఇది. బైబిల్‌లో వారి ఉదాహరణ ఇట్లు వివరించబడినది. వారు ఒక పంట చెను వలెనుందురు. అది చిగురించును. తరువాత అది లాగవును. తన కాడపై నిలబడును. వీటి వలన అవిశ్వాసులకు ఆగ్రహము తెప్పించుటకు వ్యవసాయదారులను సంతోష పెట్టును. వారిలో విశ్వసించి, సత్కర్మలు చేసిన వారిపై అల్లాహ్ క్షమాగుణంను కురిపించునని, గొప్ప ప్రతి ఫలమును ఒసంగునని వాగ్దానము చేసియున్నాడు.

**విశ్లేషణ:** ఈ సూక్తిలో పేర్కొనబడిన ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణములను కేవలం వారి ఉనికి వరకే పరిమితం చేయకుండా వెంటనే **"వల్లజీన మ అఉ"** అని పేర్కొనుచు వారి (స) సుగుణాలు వారిని అనుసరించు వారికి కూడ సంక్రమించునని తెలుపడం జరిగినది. ఆ ప్రత్యేకతలలో మొదటి ప్రత్యేకత "**అషిద్దాహు అలల్ కుఫ్ఫారి**" అనగా తమ కఠినత్వం వలన అవిశ్వాసుల పట్ల క్రూరముగా వ్యవహరించెదరని దీని అర్థం కాదు. కేవలం అవిశ్వాసుల ప్రభావం నుండి కాపాడబడుటకు పటిష్టము చేయబడినారని అర్థం.

❁ وما ارسلنك الا رحمة للعلمين (الانبياء:108)

**అనువాదము:** మేము నిన్ను యావత్ జగత్తునకు దయాసాగరునిగా పంపితిమి.

❁ فكيف اذا جئنا من كل امة بشهيد وجئنا بك على هؤلاء شهيدا

**అనువాదము:** ప్రతి ప్రజా సమూహము నుండి మేము ఒక సాక్షిని తెచ్చి, మేము నిన్ను వారిపై సాక్షిగా చేసి నిలిపినప్పటి స్థితి ఎట్లుండునో!.

❁ يايها الناس قد جاءكم برهان من ربكم وانزلنا اليكم نورا مبينا

**అనువాదము:** ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు ఒక గొప్ప నిదర్శనము వచ్చియున్నది. మేము మీకు ఒక ప్రకాశింపజేయు కాంతిని అందించితిమి.

❁ يايها النبي انا ارسلنك شاهدا ومبشرا ونذيرا ○ وداعيا الى الله باذنه وسراجا منيرا (الاحزاب:47،46)

**అనువాదము:** ఓ సందేశహరుడా! మేము నిన్ను నిశ్చయముగా ఒక సాక్షిగా, ఒక శుభవార్త నందించువానిగా, ఒక హెచ్చరించు వానిగా పంపితిమి. అల్లాహ్ వైపు అతని ఆజ్ఞతో పిలుచువానిగా, ఒక ప్రకాశింపజేయు సూర్యునిగా (పంపితిమి).

❁ قد انزل الله اليكم ذكرا ○ رسولا يتلوا عليكم ايت الله مبينت ليخرج الذين امنوا وعملوا الصلحت من الظلمت الى النور

**అనువాదము:** అల్లాహ్ మీకు ఒక గొప్ప స్తోత్రమును అవతరింపజేసి యున్నాడు. విశ్వసించి సత్కార్యములొనరించు వారిని మబ్బులలో నుండి వెలుగుల వైపునకు గైకొనిపోవుటకు, మీకు ప్రకాశం వెదజల్లు అల్లాహ్ సూక్తులను అతడు ఒక ప్రవక్తగా చదివి వినిపించును. ✡✡✡✡✡

## దురూద్ షరీఫ్ యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యత.

**రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి కర్మలు ఏ విధముగా ఉండేవనగా, వాటిని పోగుడుటకు, వాటి ఘనతను తెల్పుటకు వాస్తవానికి నూతన పదాలు కూడ అల్లాహ్‌యే స్వయముగా ఎలాంటి ప్రత్యేకమైన పదాలను ఉపయోగించ లేదు.**

**మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును.**

❁ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَا مِنْ أَحَدٍ يُسَلِّمُ عَلَيَّ إِلَّا رَدَّ اللّٰهُ عَلَيَّ رُوحِي أَرُدُّ عَلَيْهِ السَّلَامَ۔

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును)

**( అబూదావూద్, కితాబుల్ మనాసిక్, బాబ్ జియారతుల్ ఖుబూర్)**

**దురూద్ పఠించు విధానం**

❁ عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: خَرَجَ عَلَيْنَا النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقُلْنَا يَا رَسُولَ اللّٰهِ قَدْ عَلِمْنَا كَيْفَ نُسَلِّمُ عَلَيْكَ فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ قَالَ: قُولُوا اللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ. اللّٰهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ۔

హ్రజత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయవలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయవలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు.

**( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**

**మీలో ఎవరైనా నమాజ్‌లో దుఆ చేయుచున్నచో ముందుగా మీ సంరక్షకున్ని సుత్తించుము. ఆ తరువాత నబియే కరీంపై దురూద్ పంపుము.**

❁ عَنْ فَضَالَةَ بْنِ عُبَيْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: سَمِعَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلًا يَدْعُو فِي صَلٰوتِهِ لَمْ يُمَجِّدِ اللّٰهَ تَعَالَى، وَلَمْ يُصَلِّ عَلَى النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: عَجِلَ هٰذَا ثُمَّ دَعَاهُ فَقَالَ لَهُ۔ أَوْ لِغَيْرِهِ۔ إِذَا صَلَّى أَحَدُكُمْ فَلْيَبْدَأْ بِتَحْمِيدِ رَبِّهِ سُبْحَانَهُ وَالثَّنَاءِ عَلَيْهِ ثُمَّ يُصَلِّي عَلَى النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ ثُمَّ يَدْعُو بَعْدُ بِمَا شَاءَ۔

హ్రజత్ ఫజాలా (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజ్‌లో దుఆ చేయుచుండగా వినెను. అతడు అల్లాహ్ తాలాను సుత్తించలేదు మరియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపలేదు. ఈ విషయమై వారు (స) ఇట్లు తెల్పిరి: అతడు తొందర పడినాడు, సరైన పద్ధతిలో దుఆ చేయలేదు. వారు (స) ఆ వ్యక్తిని తమ వద్దకు తీసుకొని, మీలో ఎవరైన నమాజ్‌లో దుఆ చేయుచున్నచో ముందుగా అల్లాహ్‌ను సుత్తించుము. ఆ తరువాత ప్రవక్తపై దురూద్ పంపుము. ఆ తరువాత తమ కోరికాను సారం దుఆలు చేసుకొనుము.

**(అబూ దావూద్, కితాబు స్వాలాతు, బాబ్ ద్దుఆ)**

**అల్లాహ్ తాలా సదా కొనసాగు ఈ ఆదేశమునిచ్చెను. ప్రజలు ఇకపై కృతజ్ఞతను తెలియజేయుటకై దురూద్‌ను పంపవలెను.**

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

మన ప్రియతమ నాయకుడు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యత, విధేయతను పరిశీలింపుము. వారు (స) అన్ని రకాల చెడు అలవాట్లను ఎదురించెను. రకరకాల కష్టాలను, బాధలను భరించెను. అయినా కూడా వేటిని లెక్క చేయలేదు. ఇదే సత్యత, విధేయత. వీటి వలనే అల్లాహ్ తాలా వారిని అనుగ్రహించెను. అందుకోసమే అల్లాహ్ తాలా ఈ విధముగా ప్రకటించెను:

إِنَّ اللّٰهَ وَمَلٰٓئِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ ۚ يٰٓأَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا (الاحزاب ۔ ۵۷)

అనగా, అల్లాహ్ తాలా అతని దూతలు ప్రవక్తపై దురూద్ పంపుచున్నారు, కావున ఓ విశ్వాసులారా! మీరు కూడ ఆ మహా ప్రవక్తపై దురూద్ పంపుము.

ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి కర్మలు ఏ విధముగా ఉండేవనగా, వాటిని పోగుడుటకు, వాటి ఘనతను తెల్పుటకు వాస్తవానికి నూతన పదాలు కూడ అల్లాహ్‌యే స్వయముగా ఎలాంటి ప్రత్యేకమైన పదాలను ఉపయోగించ లేదు. అనగా వారి సత్కార్యముల స్తోత్రమునకు బయటి నుండి నూతన పదాలు తీసుకరావలసిన అవసరం లేకుండెను. ఇలాంటి సూక్తిని మరే ఇతర ప్రవక్త వైభవం కోసం ఉపయోగించలేదు. వారి ఆత్మలో సత్యత, విధేయత గలదు. అంతేగాకా వారి సత్కార్యములు అల్లాహ్ దృష్టిలో ఎంత ప్రీతి చెందినవనగా ఇకపై ప్రజలు కృతజ్ఞతను తెలియజేయుటకై దురూద్‌ను పంపవలెనని అల్లాహ్ తాలా సదా కొనసాగు ఆదేశమునిచ్చెను.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 23)

ధర్మములన్నింటిలో ఇస్లాం ధర్మమే సత్యమైనదని నాకు తెలుపడం జరిగినది. అన్ని మార్గదర్శకాలలో కేవలం పవిత్ర ఖుర్ఆన్ చూపు మార్గదర్శకమే శ్రేష్టమైనదని, ఉత్తమమైనదని మానవ కల్పితాల నుండి పవిత్రముగా యున్నదని నాకు తెలియజేయడం జరిగినది. ప్రవక్తలందరిలో సంపూర్ణ బోధనలను నేర్పువారు, అత్యంత పావనమైన వారు, ఎంతో వివేకవంతమైన పాఠాలు నేర్పేవారు, తమ జీవిన విధానం ద్వారా సంపూర్ణ మానవుని ఉన్నత స్థానమును ఉదాహరణగా చూపిన వారు కేవలం మన ప్రియతమ నాయకుడు, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే.

(అర్బయీన్, భాగం 1, పుట 7-8)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఔనత్యము, వైభవమును గూర్చి సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రవచనములు.

## శాశ్వత ఆధ్యాత్మిక జీవనం గల ప్రవక్త, వైభవోపేతమైన, పవిత్రమైన సింహాసనంపై అధిష్టించే ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే.

భూమండలంపై జీవించు ఓ ప్రజలారా! తూర్పు మరియు పశ్చిమ దేశాలలో నివసించున్న ప్రాణులరా! పూర్తి శక్తి సామర్ధ్యాలతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానించుతున్నాను. నేడు భూమండలంపై స్వచ్ఛమైన ధర్మము కేవలం ఇస్లాం ఒక్కటే. మరియు శక్తివంతుడైనా దేవుడు కూడ కేవలం ఖుర్ఆన్ తెల్పిన వాడే. శాశ్వత ఆధ్యాత్మిక జీవనం గల ప్రవక్త, వైభవోపేతమైన, పవిత్రమైన సింహాసనంపై అధిష్టించే ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. వారి ఆధ్యాత్మిక జీవితమునకు, వారి పావనమైన ప్రతాపంనకు మనకు లభించిన ఆధారమేమనగా, వారి అనుసరించడం వలన, వారిని అభిమానించడం వలన, మనము దైవదూతలు మరియు దేవుని సంభాషణలతో కూడిన దైవ చిహ్నాముల బహుమానంను పొందగల్గుచున్నాము.

( తర్యాకు ఖులూబ్, రూహాని ఖజాయిన్ 15, పుట 11)

## స్వచ్ఛమైన, పరిపూర్ణమైన ఆరాధన మనకు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభించును.

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బీ ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి ఘనతను స్వీకరించకుండానే ఏవరైన ఏదైన ఘనతను గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అన్ని రకాల ఘనతలు వారికి మాత్రమే ప్రత్యేకించబడినాయి. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి నుండి ఆ సంపధను పొందనివారు సదా దురదృష్టవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే మనము స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ అంగీకరించనిచో మనము ఆ అదృష్టమును తిరస్కరించినవారము అగుదుము. అంతర్యామి అయిన పరమాత్మని ఆనవాళ్ళను కూడ మనము ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే తెలుసుకొంటిమి. మరియు దేవుని సంభాషణలను, సత్యస్వప్నాలను వేటిద్వార మనకు అతని రూపం కనిపించునో వాటిని కూడ మనము ఈ పూజ్యునీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్ఠమార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్మును. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము.

(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 118)

## ముహమ్మద్ సల్లంపై అవతరించిన శాసనము శాశ్వతమైనది

"అల్లాహ్ ఆజ్ఞలు, వివేకములు రెండు రకాలలో గలవు. కొన్ని శాశ్వతమైనవి, అవి సదా వుండును. కొన్ని సాధారణ, కొంత కాలము వరకు అవతరించును. వాస్తవానికి వీటిలో కొంత స్థిరత్వ స్వభావము వుండును. కనుక అవి అవతరించవలసిన అవసరముండును. ఉదాహరణకు ప్రయాణములో ప్రార్థన. ఉపవాసము గురించి ఆదేశములు. స్త్రీ బయటికి వెళ్ళినప్పుడు ముసుగు ధరించి వెళ్ళును. కాని ఇంట్లో ముసుగు ధరించి తిరగవలసిన అవసరముండదు. ఇదే విధముగా బైబిల్ పాత, క్రొత్త నిబంధన ఆదేశములు పరిమిత కాలమునకు, ఆ కాలపు అవసరాలకు చెందినవి. ఆంహజ్రత్ సల్లం పరిచయం చేసిన గ్రంథము శాశ్వత, సదా కాలమునకు చెందిన శాసనము. అందుకే ఇందులో ప్రస్తావించబడిన విషయములు సంపూర్ణ, పరిపూర్ణమైనవి. పవిత్ర ఖుర్ఆన్ శాశ్వత చట్టము. శాశ్వతమైన సదా చట్టములు కానందున పవిత్ర ఖుర్ఆన్ రాకున్నను బైబిల్ పాత, క్రొత్త నిబంధన రద్దు చేయబడేవి." (అల్ హకమ్ 30 ఏప్రిల్ 1903)

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించినచో మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును.

అల్లాహ్ తాలా ఎవరినైన ప్రేమించ దలుచుకున్నచో అందుకు ఆ వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని ఒక నిబంధనను ఏర్పాటు చేశాడు. కావున నా అనుభవం తెల్పునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించుతూ, వారిని అభిమానించినచో ఫలితముగా అట్టి మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును. అంతేగాకా వారి హృదయాలలో దైవభక్తిని తానే స్వయముగా పుట్టించును. అప్పుడు ఆ వ్యక్తి కోరికలన్నింటి వదులుకోని దేవుని సన్నిధిలో మోకరిల్లును. ఈ విధముగా అతని ప్రేమ, ఆభిమానాలు కేవలం దేవునికే పరిమితమవుతాయి. అప్పుడు దేవుని ప్రీతి కిరణం అతని హృదయంపై పడుతుంది. ఆ కిరణం ప్రేమాభిమానాలకు కావలసిన పూర్తి స్థాయి శక్తి, సామర్ధ్యాలతో తన వైపు ఆకర్శించుకొంటుంది. అప్పుడు అతడు తన మనోవాంచలపై ఆధిక్యమును సాధించును. అతని సహాయ, సహకారముల కోసం అల్లాహ్ తాలా అన్ని కోణాల నుండి దైవ మహత్యములను చిహ్నాలుగా బహిర్గతమొనర్చును.

(హఖీ ఖతుల్ వహి, పుట 66)

## ఈ గౌరవ ప్రధమైన ప్రవక్త సదా సజీవముగా ఉండును.

ఈ ప్రపంచములో మానవ జాతికి మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. ఆదమ్ సంతానమంతటికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరే ప్రవక్త, ఏ సిఫారిస్సు చేయువాడు లేడు. కావున నీవు ఆ గౌరవ నీయుడైన, ప్రఖ్యాతిగాంచిన ప్రవక్తతో స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్గి యుండుము. అతనిపై మరేవరికి ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశముపై మోక్షపరుడిగా వ్రాయబడుదువు. మోక్షమనునది మరణించిన తరువాత లభించునది కాదని గుర్తుంచుకొనుము. స్వచ్ఛమైన మోక్షం ఈ ప్రపంచములోనే తన వెలుగును ప్రదర్శించును. మోక్షపరుడు ఎవరు?. దేవుడు ఉన్నాడని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని మరియు మానవుల మధ్య మధ్యవర్తి, సిఫారిస్సు చేయువాడని, అంతేగాకా ఆకాశం క్రింద వారికి సమానులైన మరే ప్రవక్త లేడని, పవిత్ర ఖుర్ఆన్‌కు ప్రతీకగా నిలుచు మరే గ్రంథము ఈ నేలపై లేదని విశ్వసించువాడు. ఎవరిని కూడ శాశ్వతముగా అల్లాహ్ తాల సజీవముగా ఉండాలని కోరుకోలేదు. కాని ఈ గౌరవ ప్రధమైన ప్రవక్తను శాశ్వతముగా సజీవముగా ఉంచాలని కోరుకున్నాడు.

( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14)

ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, అల్లాహ్ తాలాతో మన దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో, అల్లాహ్ అభిమానం మన హృదయాలలో జనింపజేసుకోదలచినచో అందుకు మనకు అల్లాహ్ తాలా ఒకటే మార్గంను సూచించడం జరిగినది. ఆ మార్గం ఏమనగా మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చూపిన మార్గదర్శమును అనుసరించినప్పుడే మీకు అది సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన ఆ మార్గదర్శనమును మనకు చూచుటకు, మనం అర్థం చేసుకొనుటకు, దానికనుగుణముగా ఆచరించుటకు అతడు అనుచరణ వర్గం ద్వారా ఆ మార్గదర్శనమును మన వరకు చేరవేసి అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేసెను. ఆదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పబడిన ప్రతి ఆదేశాన్ని ఆచరించి చూపేవారనే విషయమును కూడ మనము అర్థం చేసుకోవాలి.

దేవుడు నన్ను కేవలం ఒక సందేశహరునిగా మాత్రము అవతరింప జేసెను. నాపై దైవ గ్రంథమును అవతరించసాగెను. నేను బషీర్ మరియు నజీర్‌గా మారి ప్రజలకు శుభవార్తలను, హెచ్చరికలు చేయుమని నన్ను ఆదేశించెను. ఏకేశ్వరోపాసానంను స్థిరపర్చెదను. అందుకే నేను మీకు దేవుని సందేశమును అందించాను. ఒకవేళ మీరు దానిని స్వీకరించినచో మీకు ప్రయోజనం చేకూరును. తిరస్కరించినచో, ప్రళయ కాలమున దేవుడు తీర్మాణం చేసే వరకు మీరు సహనంను పాటించుము. నేను కూడ సహనంను పాటించెదను.

ఏ విశిష్టతలోనైన వారు (స) శిఖర స్థాయికి చేరుకునిరి. తమను విశ్వసించు వారిలో కూడ హుజూర్ (స) ఈ ప్రామాణికమునే చూడదలచిరి. అల్లాహ్ తాలా మనందరిని కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శ ప్రాయమైన మార్గముపై ఆచరణాత్మకముగా నడుస్తూ, వారి(స)ని అనుసరించు భాగ్యమును కల్గించు గాకా! తన కరుణను మనపై కురిపించు గాకా!. (ఆమీన్)

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28 డిసెంబర్ 2016 తేదీన తాహిర్ హాల్, బైతుల్ ఫుతూహ్ లండన్‌లో జల్సా సాలానా ఖాదియాన్ ముగింపు సమావేశము నుద్దేశించిన చేసిన ప్రసంగం

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللّٰهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ (آل عمران:32)

**అనువాదము:** నీవు ఇట్లనుము, ఒకవేళ నీవు అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో నీవు నన్ను అనుసరించుము, ఫలితముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును, మీ పాపములను క్షమించును, అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు.

ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, అల్లాహ్ తాలాతో మన దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో, అల్లాహ్ అభిమానం మన హృదయాలలో జనింపజేసుకోదలచినచో అందుకు మనకు అల్లాహ్ తాలా ఒకటే మార్గంను సూచించడం జరిగినది. ఆ మార్గం ఏమనగా మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చూపిన మార్గదర్శమును అనుసరించినప్పుడే మీకు అది సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన ఆ మార్గదర్శనమును మనకు చూచుటకు, మనం అర్థం చేసుకొనుటకు, దానికనుగుణముగా ఆచరించుటకు అతడు అనుచరణ వర్గం ద్వారా ఆ మార్గదర్శనమును మన వరకు చేరవేసి అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేసెను. ఆదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పబడిన ప్రతి ఆదేశాన్ని ఆచరించి చూపేవారనే విషయమును కూడ మనము అర్థం చేసుకోవాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు, సుగుణాలు ఏ విధముగా ఉండేవని కొందరు అడిగిన ప్రశ్నకు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహా గారు కేవలం మూడు పదాలలోనే **కాన ఖులుఖుహు అల్ ఖుర్ఆన్** అనగా వారి (స) ఆచరణలు, సుగుణాలన్నియు పవిత్ర ఖురాన్‌లో పేర్కొన బడినట్లుగానే యుండేవని సమాధానం ఇచ్చిరి. నేటి కాలంలో అల్లాహ్ తాలా మనపై మిక్కిలి ఉపకారం చేస్తూ తన దూత మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని ఈ కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌గా అవతరింపజేసి ప్రవక్తల ఉన్నత స్థాయిని, గౌరవమును ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మార్గదర్శనంను గూర్చిన సంపూర్ణ అవగాణ మనకు కల్పించెను.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లు తెల్పిరి: ప్రవక్తలు, సందేశహరులు, ధర్మస్థాపకులు ప్రపంచములో ఏ ఉద్దేశంతో వచ్చెదరు? అనే విషయమును అన్వేషించుకోవాలి. వారు తమను పూజింపజేసుకోవడం కోసం ప్రపంచములో అవతరించరు. వారు కేవలం ఏకేశ్వర ఆరాధనను స్థాపించడం కోసం వచ్చెదరు. అంతేగాకా ప్రజలను వారి బోధనలకు అనుగుణముగా సంపూర్ణముగా అనుసరింప జేయుటకు, వారి వలే ప్రజలు తీర్చిదిద్దబడుటకు, చూపరులకు వారివలే పరివర్తనం చెందారని అనిపించునంతగా వారిని అనుసరింప జేసుకొనుటకు అవతరించెదరు. కాని బాధకరమైన విషయమేమనగా కొందరు వారి అవతరణ ఉద్ధేశమునే మర్చిపోతుంటారు. పైగా వారినే దేవునిగా భావిస్తుంటారు. ప్రజలు ఈ విధముగా వారిని గౌరవించడను చూసి ప్రవక్తలు, సందేశహరులు, ధర్మ సంస్కర్తలు ఆనందించరు. ఏనాడు సంతోషించరు. వారి చర్యలను వారు ఆనందప్రాయముగా భావించరు. వారి సంతోషం కేవలం ప్రజలు వారిని పరిపూర్ణముగా అనుచరించడంలోనే ఉండును. మరియు నిజమైన దేవున్ని ఆరాధాంచుము, దైవ ఏకత్వంను విశ్వసించి, దానిపై స్థిరముగా యుండుమను వారి బోధనలను

అచరించినప్పుడే వారు సంతోషపడుదురు. అందుకే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ఆదేశాన్ని ఇవ్వడం జరిగినది. "**ఖుల్ ఇన్ కుంతుం తుహిబ్బునల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబుకు ముల్లల్లాహ్**" (ఆలే ఇమ్రాన్ : 32) అనగా ఓ ప్రవక్త! నీవు వారికి తెలుపుము. ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. ఈ అనుసరణ ప్రతి ఫలముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును. అందుకే అల్లాహ్ ప్రియులుగా మారుటకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పుడే సాధ్యమవునని కూలకుశంగా అర్థమవుచున్నది. అందుకే గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు. ఏ వ్యక్తి వారి నిర్దేశిత ప్రామాణికము ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించకుండా కేవలం వారి సన్నిధిలో మోకరిల్లుచూ, వారినే ఆపదలు తీర్చువారిగా భావించుకొనునో అట్టి వారు దేవున్ని దృష్టిలో ఎన్నడు గౌరవమును స్థాపించుకోలేరు. పైగా వారి ఇమాం వారి పట్ల తీవ్ర అయిష్టతను వ్యక్తం చేయడంను వారు ప్రళయ దినమున చూసెదరు.

(మల్ఫూజాత్ 6, పుట 288-289, 1985,లండన్)

కావున అన్నింటి కన్న ముందు ప్రక్తలు మనకు నేర్పించునది మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యున్నత స్థాయికి చేర్చినది కూడ కేవలం ఏకేశ్వరోపాసనంను స్థాపించడం. ఈ తపననే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో కూడ జనింప జేసిరి. ఈ అంశంలో కూడ అత్యుత్తమ ఉదాహరణలు కూడ మనకు వారి (స) అనుచరులలో లభించును. అనుచరులు ప్రవక్త (స) నుండి ప్రత్యక్షముగా ప్రయోజనం పొందిరి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరాధనల స్థాయిని చూసెను, ఏకేశ్వరోపాసాన స్థాపనకై వారి ఆవేదనను చూసారు. అల్లాహ్ తో వారి (స) కి గల అభిమానము, భక్తిల ప్రామాణికములను కూడ వారు చూసిరి. ఫలితముగా వారిలో కూడ ఒక స్వచ్ఛమైన ఏకేశ్వోరోపాసాన ఇచ్ఛ కలిగెను. నేను ముందుగా తెల్పినట్లుఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన జీవిత కథనాలు మన వరకు చేరుటలో అనుచర వర్గం ఎంతో క్రీయ శీలక బాధ్యతను నిర్వర్తించిరి. ఇది కేవలం వారి క్రీయ శీలత బాధ్యతయే గాకా దీనిని మనము వారి ఉపకారముగా కూడ చెప్పుకోవచ్చును. అందులో నుండి కొన్ని ఉల్లేఖనములను నేను మీ ముందు ప్రస్తావించెదను.

ఒక సందర్భములో హజ్రత్ ఉమర్ (ర) తన తండ్రిపై ప్రమాణం చేయుచుండిరి. వారి ప్రమాణంను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు విని ఇలా తెల్పిరి: శ్రద్ధగా వినండి! అల్లాహ్ తాలా మీ తండ్రులపై ప్రమాణం చేయుటను నివారించెను. ఎవరైతే ప్రమాణం చేయదలుచు కున్నారో వారు దేవునిపై ప్రమాణం చేయగలరు. లేదా నిశబ్ధముగా ఉండగలరు.

(సహి బుఖారి, కితాబుల్ అదబ్ ...హదీస్ 6108)

కావున గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా అల్లాహ్ తాలాపై కాకుండా మరేవరిపై ప్రమాణం చేయకూడదు. కొందరు తమ పిల్లల సాక్షిగా ప్రమాణం చేస్తుంటారు. వీరు ప్రియమైన వారు కావున వీరిపై ప్రమాణం చేసినచో ఇతరులు నమ్ముదురని వారు ఆలోచిస్తుంటారు. కాని ఈ చర్యలు ఏకేశ్వరోపాసానం నుండి దూరం చేయునని విశ్వాసులు తప్పకుండా గుర్తుంచుకోవాలి.

ఒక సందర్భములో ఒక ప్రశ్నించువాడు ఇలా ప్రశ్నించెను, ఓ ప్రవక్తా! కొందరు తమ పరాక్రమము కోసం, కొందరు తమ పౌరుషం కోసం, మరికొందరు యుద్ధ సంపద కోసం పోరాడుతుంటారు, వారిలో జిహాద్ చేసేవారు ఎవరు? అందుకు వారు (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి. దేవుని కలిమాను కీర్తింపజేయడం కోసం మరియు ఏకేశ్వర వాదంను స్థిరపర్చడం కోసం యుద్ధం చేయువారే అసలైన జిహాదీలుగా లెక్కింపబడుదురు.

( సహి బుఖారి, కితాబుల్ జిహాద్, ...హదీస్ 2810)

మరొక సందర్భములో మక్కా నాయకులు హుజూర్ (స)తో సంభాషించుటకు కబురు పంపిరి. ఈ విషయం తెలుసుకున్న హుజూర్ (స) బహుశా మక్కా నాయకులలో మార్పు వచ్చి ఉండవచ్చును, కావున వారిని సన్మార్గం వైపునకు ఆహ్వానించుటకు ఇదే సరైన సమయమని భావించి, వారు (స) వడి వడిగా వారి వద్దకు చేరుకొనిరి. కాని మక్కా నాయకులందరు ఐక్యమత్యముతో వారి(స)ని ఇట్లు ప్రలోభాలకు గురి చేసిరి, ఓ ముహమ్మద్( సల్లల్లాహు అలైహి వసల్లం) ! మేము నీతో మాట్లాడుటకు పిలిపించితిమి, తమ జాతిని ఇంత క్లిష్టమైన సమస్యకు గురి చేసిన ఏ వ్యక్తిని మేము ఇంత వరకు అరబ్‌లో చూడలేదు. నీవు మమ్ము ఎంతో క్లిష్టమైన పరిస్థితులలో పడవేసావు. నీవు మా ఆరాధకులను దూషించినావు. మా సంఘాన్ని ముక్కలు ముక్కలు చేసావు. నీ వలన ఏర్పడని సమస్యంటూ ఏమి లేదు. ( అనగా ప్రపంచ ప్రియుల దృష్టిలో వారు చేయుచున్నది సరైనది కాదని వారి భావం, కాని వాస్తవానికి వారు ప్రంచ సంస్కరణ కొరకే అవతరించారు) ఒకవేళ నీ ఉద్దేశము కేవలం ధనమును ప్రోగు చేసుకొనుటయే అయినచో మేము నీకు ధనమును సమకూర్చెదము, మన జాతిలోనే అందరికన్న పెద్ద ధనవంతునిగా నిన్ను చేసెదము. ఒకవేళ నాయకత్వంను కోరుకున్నచో నిన్నే మా నాయకుడిగా స్వీకరించెదము. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి: మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇలాంటి కోరికలు నాలో లేవు. నేను వీటిని ఏనాడు ఆశించలేదు. అంతేగాకా ఇలాంటి ప్రాపంచిక పరమైన గౌరవ మర్యాదలను గూర్చి నేను ఏనాడు ఆలోచించలేదు. దేవుడు నన్ను కేవలం ఒక సందేశహరునిగా మాత్రము అవతరింప జేసెను. నాపై దైవ గ్రంథమును అవతరించసాగెను. నేను బషీర్ మరియు నజీర్‌గా మారి ప్రజలకు శుభవార్తలను, హెచ్చరికలు చేయుమని నన్ను ఆదేశించెను. ఏకేశ్వరోపాసానంను స్థిరపర్చెదను. అందుకే నేను మీకు దేవుని సందేశమును అందించాను. ఒకవేళ మీరు దానిని స్వీకరించినచో మీకు ప్రయోజనం చేకూరును. తిరస్కరించినచో, ప్రళయ కాలమున దేవుడు తీర్మాణం చేసే వరకు మీరు సహనంను పాటించుము. నేను కూడ సహనంను పాటించెదను. తరువాత కాలంలో అల్లాహ్ తాలా ఏ విధమైన తీర్పునిచ్చెనో, ఏ విధముగా ఏకేశ్వరోపాసానంను స్థిరపర్చెనో ప్రపంచము చూసినది.

( సీరత్ ఇబ్నే హిశ్శామ్, పుట 220, ప్రచురణ 2001)

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆరాధనలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " పవిత్ర ఖుర్‌ఆన్ చదువి చూడండి, ఇతరులను వదలి పెట్టండి, మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిపూర్ణ ఆదర్శప్రాయమైన జీవితంనకు ఉదాహరణ ఈ ప్రపంచములో ఎక్కడా లబభించదు. ఇకపై ప్రళయ కాలం వరకు కూడ లభించదు. అధికారం లభించిన తరువాత కూడ వారు ఆరాధనలలోనే అధిక సమయమును వెచ్చించడం మనకు కనిపిస్తుంది. వారు పదే పదే తమను గూర్చి " **ఇన్నమా అనా బషరున్ మిసులుకుం**" ( అల్ కహఫ్: 111) అని మాత్రమే తెల్పుకునేవారు. చివరికి కలమయే తౌహిద్‌లో కూడ వారి భక్తి స్వీకరణను ఒక భాగముగా చేర్చబడినది. దీనిని స్వీకరించకుండా ఒక ముస్లిం స్వచ్ఛమైన ముస్లింగా పేర్కొనబడడు. అందుకే ఆలోచించుము. మరల ఆలోచించుము. సంపూర్ణ మార్గదర్శకుడి ఆదర్శప్రాయమైన జీవనం మనకు ఏ విధమైన గుణపాఠమును నేర్పుచున్నదో ఆలోచించుము. శిఖర స్థాయికి చేరుకున్న కూడ వారు తమ భక్తిలో ఎలాంటి తగ్గుదలను రానివ్వలేదు. అట్టి స్థితిలో మరొకరిలో ఇలాంటి లక్షణాలను అన్వేషించడం వ్యర్థ ప్రాయసమే."

( మల్ఫూజాత్ సంపుటి 1,పుట 117-118, ప్రచురణ 1985)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అందించిన

అవగాహన ఇది. ఒక ముస్లిం ఎప్పుడైతే **అష్ హదు అన్ లాహిలాహా ఇల్లల్లాహు** అని ప్రకటణ చేసినప్పుడు, వెంటనే **వ అష్అదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసులుహూ** అని కూడ తప్పక ప్రకటణ చేసుకోవలసి యుండును. సర్వోన్నత ప్రవక్త దేవుని దాసుడైనప్పుడు, పీరులకు, ఫకీరులకు వారి (స) కన్న అధిక ప్రాముఖ్యతనిస్తూ, వారి సమాధులపై మోకరిల్లే వారి కర్మలు ఏ విధముగా స్వీకరించుదుతాయి. వాస్తవానికి ఇది చాలా పెద్ద నేరం, అన్యారాధన అనబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించు భాగ్యము మనకు లభించడము కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముగానే భావించాలి. వారు (అ) ఏకేశ్వరోపాసం యొక్క ప్రాథమిక విధానమును, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భక్తి వాస్తవికతను మనకు తెలియపర్చుతూ అన్ని రకాల అన్యారాధనల నుండి మనలను పవిత్రులుగా తీర్చిదిద్దిరి''.

మరొక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్ఠితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్థ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను.''

( హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ 22, పుట 118-119)

ఏకేశ్వర వాదమునకు శిఖర స్థాయి, ఆరాధనలలో ఉన్నత ప్రామాణికమును పాటించినప్పుడే లభించును. మన ప్రియతమ నాయకుడు అందుకు కూడ ఉదాహరణగా నిలిచిరి. అందుకే అల్లాహ్ తాలా వారి ఉదాహరణకు ఈ విధముగా సాక్ష్యమునిచ్చెను. **అల్లజి యరాక హీన తఖూమూ వతఖల్లుబుక ఫి స్సాజిదీన్** ( అష్షు రా, 219-220) అనగా నీవు నిలబడి నప్పుడు, నీవు సాష్టాంగము చేయునప్పుడు నీలో గల ఆవేదన కనిపించుచున్నది. అందుకే అల్లాహ్ ఈ విధముగా ప్రకటించెను. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ! సాష్టాంగము చేయు వారందరిలో నీ కన్న అధికముగా సాష్టాంగ స్థితిలో ఆవేదనను వ్యక్త పర్చువారు ఎవ్వరు లేకుండిరి. నీవు ఏకేశ్వరత్వంను స్థాపించుటలో ఎంతటి స్వచ్ఛమైన సమాజంను తయారు చేసినావనగా వారు దైవారాధనలో నిమగ్నమవడం కోసం ఎదురు చూస్తుండేవారు. వారి రాత్రులు కూడ ఆరాధనలలోనే గడిచిపోయేవి. కాని వారి ఆరాధనలు, సాష్టాంగములు అన్ని నీ ఆరాధనలను, సాష్టాంగములను పోలినట్లు ఉండుటకు చేయు ప్రయత్నములు మాత్రమే. మనకు ఎక్కడైతే ఏకేశ్వరత్వపు స్థాపనగూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాష్టాంగములో ఆవేదన కల్గునో, అక్కడే వారు (స) తమను అనుసరించే వారిని కూడ వారి హృదయంలో గల అన్యారాధనలతో కూడిన ఆలోచనలను దూరం చేసి స్వచ్ఛమైన మనస్సుతో కేవలం అల్లాహ్ ముందే మోకరిల్లి, ఆరాధనలు చేయువారిగా తీర్చి దిద్దాలనే తపన కూడ మనకు వారి(స) లో కనిపిస్తుంది. ఒక సందర్భములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిట్లు తెల్పిరి: ప్రతి ప్రవక్తకు ఒక ఆకాంక్ష ఉంటుంది. కాని రాత్రి వేళలో సల్పు ఆరాధనయే నా ఆంకాక్ష.

(కన్జులూల్ ఆమాల్ 7, పుట 223, హదీస్ 21398, ప్రచురణ 2004)

ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించెను. ఒకసారి హుజూర్ (స) నమాజ్ సల్పుచుండిరి, వారి తీవ్రమైన భక్తితో కూడిన ఆరాధన వలన వారి చాతిలో నుండి విసురురాయి తిరిగినట్లుగా శబ్దం రావడం ప్రారంభించెను.

(సునన్ అబి దావూద్, కితాబు రుకూ, హదీస్ 904)

మరొక హదీసులో కుండలలో మాంసము ఉడుకుతున్న సమయంలో వచ్చు శబ్దం వలే వచ్చినట్లుగా గలదు.

(సునన్ నిసాయీ, హదీస్ 1214)

హజ్రత్ ఉమ్మే సల్మా (ర) ఇట్లు తెల్పిరి: "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సమయం నిద్రకు ఉపక్రమించేవారు, మరి కొంత సమయం నమాజ్ సల్పుటకు కేటాయించేవారు. మరల నిద్రించే వారు, మరల నమాజ్ సల్పేవారు. మొత్తానికి ఉదయం వరకు ఈ విధముగానే చేసేవారు."

(సునన్ నిసాయీ, హదీస్ సంఖ్య 1628)

హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " అనారోగ్యము లేదా మరే కారణం చేతనైన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ నమాజ్ సల్పనిచో ఉదయం వేళలో వారు (స) 12 రకాతుల నమాజ్ సల్పేవారు."

(సునన్ నిసాయీ, హదీస్ సంఖ్య 1789)

తనను అనుసరించేవారు కూడ ఈ విధముగానే ఆరాధనలు చేయాలని, వాటి హక్కులను సక్రమముగా నెరవేర్చాలనే ఆకాంక్ష ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఉండేది.

హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " రాత్రి వేళలో నమాజును వీడకుము, ఎందుకనగా హుజూర్ (స) రాత్రి వేళ నమాజ్‌ను వదిలి పెట్టేవారు కాదు. ఒకవేళ వారు అనారోగ్యమునకు గురి అయినచో కూర్చొని నమాజ్ సల్పేవారు, "

( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 222-223)

ఇప్పుడు నేను చదివి వినిపించిన ఉల్లేఖనం అనగా ఒకవేళ తహజ్జుద్ తప్పిపోయినచో ఉదయం పూట 12 రకాతుల నమాజ్ సల్పేవారు అనే సందర్భము ఎప్పుడో ఒకసారి జరిగి ఉండవచ్చు. (అంతేగాని సాధారణ సమయములో అలా జరిగి ఉండేది కాదు.)

ఒక సందర్భములో వారు తీవ్ర అస్వస్థతకు గురి అయినను, ఈ విషయము వారి అనుచరులు వారి శారీర స్థితిని బట్టి గుర్తు పట్టినను హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: "ఈ రోజు నేను అనారోగ్యముగా ఉన్నా కూడ పెద్ద పెద్ద సూరాలను పఠించితిని."

(కన్జూలుల్ ఆమాల్ సంపుటి 2, పుట 133, హదీస్ 4069)

తమ సమాజీకులు స్వచ్ఛమైన ఆరాధికులు కావలెనని, తమ దైవం ఎదుట భక్తితో మోకరిల్ల వలెననే ఆంశంపైనే వారి (స) ఆరాధనలు, దుఆలు ఉండేవి. వారి (స) అనుచరులు కూడ వారి భక్తిని గ్రహించిరి, వారి అనుబంధముతో ప్రభావితులై, వారి నడవడికను ఆదర్శముగా చేసుకొనిరి, గతంలో అన్యారాధన చేయువారందరు రాబోవు తరాల వారికి మార్గదర్శకంగా నిలుచునట్లుగా ఏకేశ్వర వాదులుగా పరివర్తనం చెందిరి. వారిలో ఒక విప్లవం ఏర్పడెను.

ఈ ఆంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: " నేను నిశ్చయముగా తెల్పునదేమనగా, ఎటువంటి శత్రువులైనా, క్రైస్తవులైనా, ఆర్యులైనా, మరేవరైనా వారందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వము గల అరబ్ పరిస్థితులను, వారి అవతరణ తరువాత వారి బోధనల వలన , వారి నడవడిక ప్రభావం వలన మారిన పరిస్థితులను పరిశీలించినచో నిసంకోఛముగా వారి సత్యతకు సాక్ష్యమిచ్చెదరు. పవిత్ర ఖుర్ఆన్ సాధారణ రూపంలో ఆయా పరిస్థితులను ఈ విధముగా చిత్రీకరించినది. " **యాకులూన కమా తాకులూన అన్ఆమ్''** (ముహమ్మద్ :13)

( అనగా పశువుల వలే కేవలం తినడమే వారి జీవిత లక్ష్యముగా నుండెను.) ఇది వారి అవిశ్వాసపు కాలంలోని స్థితి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన ప్రభావం మూలముగా వారిలో వచ్చిన మార్పు ఏ విధముగా ఉండెననగా, **“ యబీతూన లి రబ్బిహిం సుజ్జదం వఖియామా”** (అల్ ఫుర్ఖాన్: 65) అనగా వారు తమ సంరక్షకుణి ఆస్థానంలో రేయింభవళ్ళు మోకరిల్లుచూ గడిపేవారు. అరబ్ ప్రాంతపు పాశవిక మానవులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన మార్పును, అతి నీచమైన అధమ స్థాయి నుండి అత్యున్నత శిఖర స్థాయికి వారిని చేర్చిన విధానమును క్షుణ్ణముగా పరిశీలించినచో వారు (స) ఎంతటి వైభవోపేతమైన విప్లవాన్ని సృష్టించారని మానవుడు తనకు తెలియకుండానే రోదించడం ప్రారంభించును. ప్రపంచ చరిత్రలోని ఏ జాతిలో కూడ ఇందుకు ఉదాహరణ మనకు కనిపించదు.”

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 144-145, ప్రచురణ 1985)

ఇది కేవలం కథ కాదు. ఈ సత్యాన్ని ప్రపంచము తప్పకుండా స్వీకరించవలసి యుండును. నేటి కాలంలో కూడ అలాంటి పరివర్తమును కల్గించుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేసెను. కావున మనము మన ఆరాధనల ప్రామాణికమును వృద్ధి చేసుకొనుచూ, ప్రళయ కాలం వరకు స్థిరముగా ఉండే ఆ ఆదర్శమును అనుసరించడం మన కర్తవ్యం.

నేను నవాఫిల్ సల్పు విషయంను గూర్చి కొన్ని ఉల్లేఖనములను ప్రస్తావించాను. నవాఫిల్‌కే ఇంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉన్నచో ఫరజ్ నమాజ్‌లకు ఇంకెంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉండునో, ఎంత క్రమ బద్ధముగా సల్పవలెనో గ్రహించాలి. కావున మనలో ప్రతి ఒక్కరు తమ బలహీనతలను గుర్తించి, వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించాలి.

ప్రపంచములో సత్యాన్ని వ్యాపింపజేయుటకు, తమను విశ్వసించు వారిని సత్యంపై నడిపించుటకు, దైవ స్థానంలో వారిని మోకరిల్లింప జేయుటకు ప్రవక్తలు అవతరించెదరు. ఈ విషయములో కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఒక ప్రత్యేకమైన ఘనత గలదు. బాల్యం నుండే వారిలో సత్యమును పలుకే సుగుణం గలదు, ఈ విషయమును వారి (స) శత్రువులు కూడ అంగీకరించెదరు. ఒక సారి మక్కా నాయకులందరు ఏకమైనారు, వారిలో వారి(స)కి అత్యంత బద్ధ శత్రువులైన అబూజహల్ మరియు నజర్ బిన్ హారిస్‌లు కూడ ఉండిరి. ఎప్పుడైతే మక్కా వాసులు వారిని గూర్చి మాంత్రికుడిగా, అసత్య వంతుడిగా ప్రచారం చేయవలెనని పన్నాగం పన్నగా, వారిలో ఉన్న నజీర్ బిన్ హారిస్ నిలబడి ఓ ఖురైష్ ప్రజలారా! మీ ముందు ఎలాంటి సమస్య ఉన్నదనగా మీరు ఆ సమస్యకు ఏ విధముగా పరిష్కారమును చూపలేకపోవుచున్నారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీ మధ్యలోనే యవ్వనంలోకి అడుగుపెట్టెను. అందరి కన్న ఎక్కువ ప్రియముగా ఉండేవారు. మరియు అందరి కన్న సత్యవంతుడు, న్యాసవంతుడు. అలాంటిది నేడు వారు (స) వృధాప్యంలోకి అడుగు పెట్టుచున్న వేళ ఒక సందేశమును తీసుకరాగా, మీరు అతనిని అసత్యుడుని, మోసగాడని, మాంత్రికుడని ప్రచారం చేయాలను కుంటున్నారు. మేము కూడ ఎందరో అసత్యవంతులను, మోసగాళ్ళను, మాంత్రికులను చూసాము. మీరతనిని కవి అని, పిచ్చివాడని (నవూజ్ బిల్లాహ్) ప్రచారం చేయాలను కుంటున్నారు, మేము కూడ ఎంతో మంది కవులను, పిచ్చివారిని చూసాము. కాని వాస్తవానికి అతడు అసత్యుడు కాదు, మోసగాడు కాదు, మాంత్రికుడు కాదు, పిచ్చివాడు కాదు, కవి అంత కన్న కాదు. మీరు చెప్పిన ఏ లక్షణం కూడ వారిలో కనిపించడం లేదు. కావున మీరు ఈ విషయంలో ఆచి, తూచి ముందడుగు వేయుము” అని వారిని హెచ్చరించెను.

(సీరత్ ఇబ్నే హష్షాము, పుట 224, ప్రచురణ 2001)

ఇవి శత్రువుల అభిప్రాయములు.

మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించుతూ అబూజహల్ ఇట్లనెను: నేను నిన్ను అసత్యవంతుడవని అనడం లేదు., కాని నీవు తీసుక వచ్చిన బోధనలు అసత్యవంతమైనవి. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం నిచ్చిరి: నేను ఇంతకాలం మీ మధ్యలో ఉన్నాను, కాని మీరు ఎన్నడు నన్ను అసత్యవంతుడని అనలేదు, నా అసత్యమును నిరూపించలేదు. అలా జీవితాంతం నేను సత్యమునే పలికినప్పుడు బోధనల విషయంలో నేను ఎందుకు అసత్యము చెప్పెదను?.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లు తెల్పిరి: “ ప్రవక్తలు తమ పావన ప్రథమైన శక్తి సామర్థ్యమును ప్రయోగించుతూ తమ శత్రువులను కూడ నిరాధారం చేస్తూ తమను స్వీకరింప జేసుకొంటారు. ఈ నిరాధార అస్త్రమును హజ్రత్ ఖాతముల్ అన్బియా వైపు నుండి శత్రువులపై సందిస్తూ పవిత్ర ఖుర్ఆన్ **ఫకద్ లబిస్తుం ఫీకుం ఉమరన్ మిన్ కబ్లిహి అఫలా తాఖిలూన్** ( యూనుస్ :17) సాక్ష్యముగా నిలిచెను. అనగా నేను అసత్యము పలుకడం లేదు, మోసం చేయడం లేదు. నేను 40 సంవత్సరముల వరకు మీ మధ్యలోనే జీవితంను గడిపాను. ఈ కాలంలో మీరు ఎప్పుడైనా నేను అబద్దము పలికినట్లు, మోసం చేసినట్లు చూసారా?. అలాంటప్పుడు మీకు ఇంత కూడ వివేకం లేదా?. అనగా ఒక వ్యక్తి ఇంతకాలం తన అవసరానికి కూడ అసత్యము పలకనప్పుడు దేవుని విషయంలో నేడు ఎందుకు అసత్యము పలుకును అని ఒక్కసారి కూడ ఆలోచించలేరా?. మొత్తానికి మిగితా విషయాలన్నింటిని విడిచి పెట్టి కేవలం ప్రవక్తల జీవితం, నడవడికను తీసుకున్నచో వాటి ద్వారనే వారి సత్యము బహిర్గతము అవుతుంది. ఉదా॥ ఒక ధర్మ సమ్మతం గల వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హక్కులో బహిర్గతమైన ఆధారాలన్నింటిని, సాక్ష్యాలను తిలకించినచో ......... వారి పరిస్థితులను ఆధ్యాయనం చేసినచో ఎలాంటి సంకోచం లేకుండా వారు ఈ ప్రవక్త గారి సత్యమును స్వీకరించెదరు. ఎందుకు అంగీకరించరు. వారి జీవన ఘట్టాలే ఎంతో తేట తెల్లగా, పావనమైనవిగా, సంపూర్ణముగా ఉన్నాయి. సత్య ప్రియుల హృదయాలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వారి వైపు ఆకర్షింప బడుతాయి.”

(బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 107-108)

వారి సత్యమును గూర్చి వారి బాల్యం కూడ సాక్షమిచ్చును. వారి యవ్వనం కూడ సాక్షమిచ్చును. ప్రవక్తుత్వం వరించిన తరువాత ఆ సత్యగుణ స్థాయి ఉన్నత శిఖరాని చేరుకుంది. కావున అట్టి ప్రవక్తను విశ్వసించువారు వారి విశ్వాస ప్రామాణికము ఏ స్థాయిలో ఉన్నదో ఒక్కసారి పరిశీలించుకోవాలి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక విశిష్టత వినయ, విధయేతల యొక్క ఉన్నత ప్రామాణికములను గూర్చి తెల్పుచూ ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: “ చూడండి, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి విజయాలు వారి కన్న పూర్వం గతించిన ప్రవక్తల విజయాల కన్న ఎన్నో రెట్లు అధికమైనప్పటికి వారి(స) కి అల్లాహ్ తాలా క్రమ క్రమముగా విజయాలు చేకూర్చినప్పుడు వారి (స) లో ఉదాసీనత కూడ చాలా విశ్రుతస్థాయికి చేరుకుంది. ఒక సందర్భములో ఒక వ్యక్తి భయంతో వణుకుచూ వారి (స) ముందు నిలబడినప్పుడు వారు (స) ఎంతో సున్నితముగా నీవు ఎందుకు భయము నొందుచున్నావు? చివరికి నేను కూడ మీ వలే ఒక మానవుడినే, మరియు ఒక వృద్ధురాలి కుమారుడిని మాత్రమే అని అతనికి ధైర్యము నిచ్చెను.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 258, ప్రచురణ 1985)

మరొక హదీస్ ద్వారా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వినయ, విధేయతల ఉన్నత స్థాయిని గూర్చి మనకు స్పష్టముగా తెలుస్తుంది. వారిని విశ్వసించి వారిని అనుసరించే వారికి ఏ విధముగా జీవితం గడపవలెనో అందులో తప్పకుండా ఒక మార్గదర్శనము

గలదు.

హజ్రత్ అబూహురైరా (ర) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: " మీలో ఏ ఒక్కరు కూడ తన కర్మల వలన మోక్షము పొందలేరు. అనుచర వర్గం ఇలా విన్నవించుకొనిరి. ఓ ప్రవక్త! మీరు కూడా?. అందుకు ప్రవక్త గారు ఈ విధముగా సెలువిచ్చిరి. నేను కూడ నా కర్మల వలన మోక్షం పొందలేను. కాని అల్లాహ్ తాలా నన్ను తన కరుణా కవచంలోకి తీసుకొనును. మరల ఇట్లు సెలవిచ్చిరి: అందుకే మీరు చక్కగా ఉండుము. ధర్మ శాస్త్రమునకు అనుగుణముగా యుండుము. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో క్రమ బద్ధముగా నమాజ్‌లు సల్పుమును. మధ్య మార్గమును అనుసరించుము. ఫలితముగా నీవు సఫలీకృతుడవు కాగలవు.

(సహీ బుఖారి, హదీస్ 6463)

కావున గుర్తుంచుకోవలసిన దేమనగా, ఏ ప్రవక్తను గూర్చి అల్లాహ్ తాలా ప్రవక్తతో చేయు బైఅత్ తన బైఅత్‌గా, ప్రవక్త హస్తమును తన హస్తముగా పేర్కొనెనో ఆ ప్రవక్త యొక్క దైవభీతి, విధేయత స్థాయి ఈ విధముగా ఉన్నచో అనగా నేను కూడ అతని కరుణా, కటాక్షాలతోనే మోక్షంను పొందెదను. సాధారణ ప్రజల కర్మల స్థాయి ఏ విధముగా యుండునో చూసుకోవాలి. తమ ఆరాధనల పట్ల శ్రద్ధను కల్గియుండాలి. తమ దైవం పట్ల ఏనాడు అవిధేయతను ప్రదర్శించ కూడదు. ఏనాడు నమాజ్‌లలో అలసత్వం చూపరాదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విజయము వరించిన తరువాత, అధికారము లభించిన తరువాత కూడ ఎంతగా ఉదాసీనతను చూపిరో ఒక్క సారి చూడండి. ప్రపంచ నాయకులకు అధికారము లభించగానే వారు ఫిరౌన్‌గా మారుతుంటారు, సాధారణ ప్రజానికానికి కూడ ఏ విషయములోనైన అనుకున్నది సాధించినచో వారు మెడలను ఏగరవేయుదురు. గర్వముతో, పొగరుతో ప్రవర్తించెదరు. కాని పరిపూర్ణ మానవుని ఉదాసీనతను చూడుము. ఏ పట్టణ ప్రజలు వారిపై, వారి అనుచరులపై దౌర్జన్యము చేస్తూ వారిని అక్కడి నుండి వెళ్ళునట్లు చేసి, ఆ తరువాత సద్దుమణిగి ఉండకా, ఇస్లాంను నామ రూపాలు లేకుండా చేయుటకు ప్రయత్నించిరి, కాని అల్లాహ్ కోరునదే జరుగును. అల్లాహ్ తాలా తీర్మానిమే అమలులోకి వచ్చును. అల్లాహ్ తాలా విధి వలన మక్కా పట్టణమును జయించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పట్టణములో విజేయుడిగా ప్రవేశించెను. కాని ఏ విధముగా?. ✓ వారి ప్రవేశాన్ని గూర్చి చరిత్ర ఈ విధముగా తెల్పుచున్నది: వారు (స) ఆ పట్టణములోకి పదివేల మంది దైవ సైన్యంతో ప్రవేశించినప్పుడు ఆ రోజు వారికి ఎంతో సంతోషకరమైన, ఆనందమయమైన రోజు, తన కీర్తి ప్రతిష్టలను కొనియాడింప జేసుకొనె రోజు. కాని వారు (స) దైవానుగ్రహములను బహిర్గము చేయుటలో కూడ అత్యున్నతమైన వినయమును ప్రదర్శించు స్థాయికి చేరుకున్న వారు. అల్లాహ్ తాలా వారిని ఎంత ఎత్తుకు చేర్చినచో, వారు (స) అంతే అధిక వినయమును ప్రదర్శించేవారు. వారు (స) విజేయుడిగా మక్కాలో ప్రవేశించుచున్న సమయంలో వారు (స) చూపిన విధేయత వలన వారి తలను ఎంతగా వంచి నారనగా, చివరికి వారు కూర్చున్న ఒంటె మెడపై భాగమును తగులుచుండెను.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 740, ప్రచురణ 2001)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ వాక్యను ఈ విధముగా తెల్పిరి: "దేవుని ప్రత్యేక దాసులకు లభించే విజయము అది విధేయత రూపంలో యుండును. షైతాన్ అనుచరులకు లభించే విజయములో గర్వం, పొగరు ఉండును. వారు గర్వమును ప్రదర్శిస్తారు. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూడండి. ఏ విధముగానైతే కష్టాలలో, బాధలలో ఉన్నప్పుడు, మరియు మక్కా పట్టణములో వివిధ రకాలుగా వారిని బాధించి, పీడించి నప్పుడు శిరస్సు వంచి మోకరిల్లించెదమో, అదే విధముగా ఆరోజు హుజూర్ (స) శిరస్సు వంచిరి. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 65, ప్రచురణ 1985)

సయద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వినయ, విధేయతలను గూర్చి తెల్పుచూ ఈ విధముగా ఉపదేశించిరి: " అనవసరమైన గొప్పలు చెప్పుకోవడం. గర్వము, పొగరు వంటి వాటిని నుండి దూరముండవలెను. నమ్రతను విధేయతను అలవర్చుకోవాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాస్తవానికి అందరి కన్న గొప్పవారు, పూజ్యనీయతకు అర్హులు, అయినా కూడా వారి వినమ్రత, విధేయతను గూర్చిన ఉదాహరణ పవిత్ర ఖుర్‌ఆన్‌లో పొందుపర్చబడినది. మరల ఇలా పొందుపర్చబడినది. ఒక గ్రుడ్డి వాడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఖుర్‌ఆన్ పఠణము నేర్చుకోన సాగెను. ఒక రోజు వారి (స) వద్ద మక్కా పట్టణానికి చెందిన కొందరు ప్రముఖులు, అధికారులు సమావేశమైరి. వారితో హుజూర్ (స) సంభాషించుచుండిరి. సంభాషణలో నిమగ్నం కావడం వలన కొంత సమయం వేచి చూసిన ఆ గ్రుడ్డి వ్యక్తి అక్కడి నుండి లేచి పోయెను. వాస్తవానికి ఇదొక సాధారణ విషయం. కాని అల్లాహ్ తాలా ఈ విషయమును ప్రస్తావించుతూ ఒక అధ్యాయమునే అవతరింప జేసెను. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గ్రుడ్డి వాని ఇంటికి వెళ్ళి, అతనిని తన వెంట తీసుక వచ్చి తన శుభప్రధమైన దుప్పటిలో కూర్చొబెట్టుకొని (పఠనము చేయించి) రి. " మరల ఇట్లు తెల్పిరి: " వాస్తవమేమనగా, ఎవరి హృదయాలలో దేవుని ఘనత స్థిరపడునో వారు తప్పకుండా వినమ్రులుగా, సమాంతరులుగా మారవలసి యుండును. ఎందుకనగా వారు దేవుని అనుగ్రహముల విషయంలో ఆశావాదులై, కంపితులై యుంటారు. " మరల వారు ఒక ఫారిసి పంక్తి వినిపించిరి: " బ్రహ్మ జ్ఞానం గలవారు, దైవ సందర్శకులు అధికముగా భయ కంపితులవుతారు. ఎందుకనగా ఏ విధముగానైతే అల్లాహ్ తాలా అతి సూక్ష్మ విషయాల జ్ఞానం గలవాడో, అదే విధముగా అతి సూక్ష్మ కర్మల ద్వారా శిక్షించును. ఒకవేళ ఏదేని కారణం వలన అతడు ఉగ్రోషం చెందినచో క్షణంలోనే వ్యవహారములన్నియు అంతమగును." వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: " కావున ఈ సూక్ష్మాంశాలపై దృష్టిని కేంద్రికరించుము. వీటిని గుర్తు పెట్టుకొనుము. వీటికి అనుగుణముగా నడుచుకొనుము. "

( మల్ఫూజాత్ 10, పుట 343-344, ప్రచురణ 1985)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు వాటి పరిపూర్ణ స్థాయిలో పొందు పర్చుకున్నవి. అట్టి విశిష్టతలను గూర్చి ఒక్క సమావేశంలోనే కాదు ఎన్ని సమావేశాలలో వివరించిన కూడ వారి విశిష్టతలు పూర్తి కాలేవు. వారి ఉత్తమమైన విశిష్టతలలో ఒక విశిష్టతయయైనా వారి మార్గ దర్శనం, వారి ధాన గుణంను గూర్చి నేను సంక్షిప్తముగా మీకు తెలుపుచున్నాను.

హజ్రత్ ఇబ్నే ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి, నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న అధిక ధైర్యశాలిని, గౌరవనీయుడిని, దానుడిని, తేజస్సు కల్గిన స్వభావ వంతుడిని చూడలేదు.

(సునన్ అద్దారామి, బాబ్ ఫి హుస్న్ అన్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 60, ప్రచురణ బేరూత్, 2000).

బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టతలను కొనియాడుటకు అనుచర వర్గీయులకు స్థోమత లేకుండెను. ఒక విశిష్టతను వర్ణించడం ప్రారంభించగా వారి మరో నాలుగు విశిష్టతలు తెర ముందుకు వచ్చును.

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా కలదు:

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కొందరు అన్సారులు కొంత ధర్మము చేయమని అడిగిరి. అందుకు హుజూర్ (స) వారికి కొంత మేరకు ఇచ్చి పంపిరి. వారు మరల ప్రశ్నించగా, హుజూర్ (స) మరి కొంత మేరకు ఇచ్చి పంపిరి. ఇలా ప్రశ్నించిన వారందరికి ఇచ్చి పంపసాగిరి,

ఇలా వారి వద్ద ఉన్నదంతయు ఇచ్చివేసిరి. చివరికి ఏమి మిగల లేదు. ఆ తరువాత హుజూర్ (స) నా వద్ద ఉన్నదంతయు మీకు పంచిపెట్టినాను. దేనిని కూడ మీకు ఇవ్వకుండా నేను దాచి పెట్టుకోలేను అని సమాధానం ఇచ్చిరి.

(సహీ బుఖారి, కితబు జ్జకాత్, హదీస్ 1469)

ఒకసారి హుజూర్ (స) వద్దకు 90 వేల దిరహంలను రాగా, వవారు ఆ ధనమును అక్కడిక్కడే పంచిపెట్టిరి.

(అయినుల్ అసర్ సంపుటి 2, పుట 398, ప్రచురణ 1993)

మరొక సందర్భములో ఒక వ్యక్తికి ఎంత పెద్ద గొర్రెల మందను పంచి పెట్టినారనగా, ఆ గొర్రెల మందతో అక్కడున్న ఒక కనుమ నిండిపోయినది.

(సహీ ముస్లిం కితాబు ఫజాయిల్ హదీస్ 2312)

మరొక సందర్భములో హుజూర్ (స) వద్దకు బెహరీన్ నుండి చాలా సంపథ వచ్చెను. వచ్చిన సంపదను హుజూర్ (స) మస్జిద్ వద్ద రాసులుగా పోయించి నమాజ్ తరువాత అందరికి పంచిపెట్టిరి.

( సహీ బుఖారి, కితాబు స్వలాత్, హదీస్ 421)

హుజూర్ (స) లో గల మృదు స్వభావం, ధర్మ గుణం వలన కొన్ని సందర్భములలో అడవి మనుషులు కూడ చాలా కఠినముగా, మూర్ఖముగా అడుక్కునే వారు, హుజూర్ (స)కు శక్తి ఉన్నా కూడ, అధికారము ఉన్నా కూడ వారిని క్షమించి వారికి తగినంత ఇచ్చి పంపేవారు.

(సహీ బుఖారి, కితాబ్ అల్ లిబాస్ హదీస్ 5809)

ప్రవక్తలపై అప్పుడప్పుడు కష్టకాలం, అప్పుడప్పుడు సుభీక్షిత కాలం మరియు విజయము కూడ వచ్చుననే విషయమును తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి: ఈ రెండు కాలములు తప్పనిసరిగా వారిపై వచ్చును. ఫలితముగా అన్ని రకాల పరిస్థితులలో వారి ఔధార్యము బహిర్గతమగును. దీన స్థితిలో, బలహీన స్థితిలో ప్రపంచీకులు కూడ అణిగిమణిగి ఉంటారు. కష్టాలు ఎదురైనప్పుడు అల్లాహ్ సన్నిదిలో మోకరిల్లుటకు ప్రాధాన్యత నిచ్చెదరు. ప్రజలతో సత్ప్రవర్తనతో మసలు కొందురు. పేద వారికి తగిన సహాయము చేస్తుంటారు. తమకు కష్టము కల్గించే వారిని ఎదుర్కొను శక్తి లేక మౌనం వహిస్తారు. పైగా మేము సహనం పాటిస్తున్నామని ప్రగాల్భాలు చెప్పుకొందురు. కాని వారికి అధికారము, అంగ బలం వచ్చినప్పుడు ఎదుటివారిని క్షమించడం, వారి గురించి ఆలోచించడం, ఉత్తమ సుగుణాలతో మసులుకోవడమే గొప్ప విశిష్టత. బలహీనత, అధికారం రెండు ఉన్న సమయంలో రెండింటి విశిష్టతలు కూడ బహిర్గతమవును. వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: అంగబలం, అధికారం, అధిష్టానాము ఎందుకు అవసరమనగా, "ఎందుకనగా తమను బాధ పెట్టిన వారి తప్పులను క్షమించి, తమకు వేదన కల్గించిన వారిని మన్నించి, తవిమ శత్రువులను ప్రేమించి, తమ గూర్చి చెడు కోరుకునే వారి పట్ల మంచిని కోరుకోవడం కోసం. సంపథపై ఆశ పెంచుకోకుండా, సంపథ వలన గర్వము రాకుండా చూసుకుంటూ, ధనవంతులుగా ఉన్నప్పుడు పిసినారి తనంను, లోభి తనంను ప్రదర్శించ కుండా ఉండుటకు, దయా, కరుణా, క్షమాగుణ ద్వారములు తెరుచి ఉంచుటకు, సంపథనే ప్రాణంగా భావించకుండా ఉండుటకు, అధికారము వలన ఇతరులపై దౌర్జన్యము చేయకుండా ఉండుటకు మరియు పై సుగుణాలన్ని తమలో గలవని నిరూపించుటకు తప్పకుండా అంగబలం, అధికారం, అధిష్టానాము కావలెయును. మానవునికి అధికారము, సంపథ ఉన్నప్పుడే పై సుగుణాలు సాక్షాలతో సహా బహిర్గతమగును. కావున కష్టా కాలము, సుభీక్షిత కాలము, అధికారము, అర్ధబలం లేనిచో పై సుగుణాలు బహిర్గతము కాలేవు. అందుకే సర్వోన్నతుడైనా అల్లాహ్ అవతారులకు, దైవ జనులకు వేల శుభములతో కూడిన ఈ రెండు స్థితులను కల్పించును. కాని ఈ రెండు స్థితులు ప్రవక్తలందరికి ఒకే క్రమ పద్ధతిలో కల్పించబడవు. వివేకవంతుడైన అల్లాహ్ కొందరికి సుభీక్షిత, సుఖప్రధమైన కాలమును ముందుగా అందించి, ఆ తరువాత కష్టకాలమును అందించును. మరి కొందరికి కష్టకాలమును, దుర్భిక్ష కాలమును ముందుగా అందించి ఆ తరువాత సుభీక్షిత, సుఖప్రధమైన కాలమును అందించును. చివరికి వారందరికి దైవ సహాయ సహకారములు అందిచబడును. కొందరిలో ఈ స్థితులు గోప్యముగా పరివర్తనం చెందగా, మరి కొందరిలో పరిపూర్ణ స్థాయిలో ఈ స్థితులు బహిర్గత మవును. ఈ విశిష్టతల రూపంలో అందరి కన్న ఉత్తములు, శ్రేష్టులు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు. ఎందుకనగా వారి కాలంలో ఈ రెండు స్థితులు ఎంతో స్పష్టముగా, సంపూర్ణముగా బహిర్గమయినాయి. అంతేగాకా ఈ స్థితులు ఏ క్రమములో బహిర్గతమయినా యనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలు, విశిష్టతలన్నియు సుర్యాని తేజస్సు వలే బహిర్గతమైనవి. వారి ఈ విశిష్టతలను గూర్చియే తెల్పుచూ పవిత్ర ఖుర్ఆన్ **ఇన్నక అ అలా ఖుల్కిన్ అజీం** ( అల్ కలం: 5) సాక్షమిచ్చినది. అంతేగాకా ఆం మజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టతలు రెండు విధాలుగా సంపూర్ణ స్థాయిలో నిరూపించ బడినందన, మిగితా ప్రవక్తలందరి విశిష్టతలు కూడ నిరూపించ బడును. ఎందుకనగా హుజూర్ (స) వారి ప్రవక్తుత్వంను, వారి గ్రంథాలను రూఢికరించిరి (నిజ పర్చిరి), అంతేగాకా వారందరు దైవం నుండే వచ్చారని ప్రకటించిరి."

(బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 282-285, అనుబంధము 11)

కృతజ్ఞతా భావం కూడ ఒక ప్రత్యేక విశిష్ట లక్షణం. అందుకు ఉన్నతమైన ప్రామాణికము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన జీవితంలో మనకు కనిపించును. వారు (స) దేవుని మరియు అతని దాసుల కృతజ్ఞతా విషయంలో ఒక ప్రత్యేక ప్రామాణికమునే సృష్టించిరి. పైగా హుజూర్ (స) ఎల్లప్పుడు ఓ అల్లాహ్ ! నన్ను ఎల్లప్పుడు నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, నిన్ను స్మరించుకొను వాడిగా తీర్చి దిద్దమని దుఆ చేసేవారు.

(సునన్ అబీ దావూద్, హదీస్ వర్షాకాలపు ప్రారంభపు 1510)

అంతేగాకా వారు మొదటి సారి వర్షము వర్షించునప్పుడు వర్షపు నీటి చుక్కను తమ నాలుకపై తీసుకొని దేవునికి కృతజ్ఞత తెలుపు విధానంలో ఇదొక విధానమని తెల్పేవారు. హుజూర్ (స) గారి భోజనం చాలా సాధారణముగా ఉండేది. అయినా కూడ వారు భోజనం తరువాత లెక్కలేనంతగా కృతజ్ఞతలు తెలుపే వారు. ఈ దుఆను కూడ వారే మనకు నేర్పించిరి. కొన్ని వేళలలో వారు (స) కేవలం ఒక కర్జూర్ తోనే రొట్టే తినేవారు, మరి కొన్ని వేళలలో కేవలం పచ్చడితోనే రొట్టే ముక్కలు తీనేవారు. అయినా కూడ ఇంత మధురమైన భోజనంను అందించినావని హుజూర్ (స) అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపేవారు.

( సహి బుఖారి, హదీస్ సంఖ్య 5459) (సునన్ అభి దావూద్, హదీస్ సంఖ్య 3830) ( సహీ ముస్లిం, హదీస్ 2052)

అంతేగాకా నూతన దుస్తువులు దరించిన కూడ వారు (స) అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపేవారు.

( సునన్ తిర్మిజి, హదీస్ 1767)

మొత్తానికి హుజూర్ (స) ఏ వస్తువును ప్రారంభించిన కూడ ముందుగా అల్లాహ్ తాలాను స్తుతించుచూ, కృతజ్ఞతలు తెల్పేవారు. ఒకసారి మీ పాపములన్ని క్షమించబడినాయని తెల్పినా కూడా ఎందుకు మీరు ఎందుకు ఇంతగా రోధిస్తూ, కాళ్ళకు వాపు తెచ్చుకుంటూ, నిర్మలం లేని హృదయంతో మోకరిల్లుచు, నేలను తమ కన్నీరుతో తడుపుచూ నమాజ్‌లు సల్పుచున్నారని ప్రశ్నించగా, నన్ను క్షమించిన నా దేవునికి నేను కృతజ్ఞతలు తెల్పుకోకూడదా? అని సమాధానం నిచ్చిరి.

( సహీ బుఖారి, కితాబు త్ఫ్సీర్, హదీస్ 4836)

దైవదాసులకు కృతజ్ఞత తెలుపు ప్రామాణికము ఎలా ఉండునో అది కూడ చూడుము. హజ్రత్ అబూబకర్ (ర) హుజూర్ (స) గారి బాల్య మిత్రులు. వారు ప్రతి కష్ట సమయంలో తన వంతు సహాయమును అందించిరి. హుజూర్ (స) వారి మనోభావాలను ఎల్లప్పుడు గౌరవించేవారు. ఒకసారి ఒక వ్యక్తి ఏదో విభేదము వలన హజ్రత్ అబూబకర్ (ర) గారిని గూర్చి ఏవో కొన్ని మాటలు మాట్లాడెను. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చిరి: అల్లాహ్ తాలా నన్ను అవతరింప జేసినప్పుడు మీరందరు నన్ను తిరస్కరించారు. కాని అబూబకర్ నేను సత్యవంతుడినని సాక్ష్యమిచ్చెను. ఆపై తన ధనముతో, తన ప్రాణముతో నాకు సహాయము నందించెను. అలాంటి నా మిత్రుని మనస్సును గాయ పర్చకుండా మీరు ఉండలేరా? మరొక సందర్భములో నాపై అందరి కన్న ఎక్కువ ఉపకారం హజ్రత్ అబూబకర్ చేసినారని కూడ ప్రకటించిరి.

(సహీ బుఖారి, కితాబు త్తఫ్సీర్, హదీస్ సంఖ్య 4640)

హుజూర్ (స) పై ఎవరు ఉపకారము చేయుదురు. వారి త్యాగం చేయడమనగా, త్యాగం చేయు వారికి దక్కిన అదృష్టముగా , వారి భాగ్యముగానే భావించ వచ్చును. అయినా కూడ హుజూర్ (స) వారికి సేవ చేసిన వారందరికి వారి సేవకన్న ఎన్నో రేట్లు అధికముగా ప్రతిఫలము నిచ్చిరి. అయినా కూడ మరల వారికి కృతజ్ఞత తెల్పుచున్నారు.

ఒక సందర్భమున హజ్రత్ ఆయిషా (ర) హుజూర్ (స) గారిని మీరు పదే పదే హజ్రత్ ఖదీజ (ర) గారిని ఎందుకు గుర్తు చేసుకుంటున్నారు, వాస్తవానికి వారి కన్న ఎందరో మంచి వారిని అల్లాహ్ తాలా మీకు శ్రీమతులుగా అందించినాడు కదా? అని ప్రశ్నించగా, హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చిరి: ప్రజలు నన్ను తిరస్కరించిన సమయంలో వారు నన్ను స్వీకరించిరి. ప్రజలు నన్ను గుర్తించని సమయంలో వారు నాపై విశ్వాసం తెచ్చిరి. నన్ను ధనము నుండి దూరం చేసినప్పుడు వారు తన ధనముతో నాకు సహకరించిరి. అంతేగాకా అల్లాహ్ తాలా కూడ వారి ద్వారనే నాకు సంతానాన్ని ప్రసాదించెను.

(అసదుల్ ఘాబా సంపుటి 7, పుట 86, ప్రచురణ 2008)

వాస్తవానికి హజ్రత్ ఖదీజా (ర) గారు ఒక భార్యగా తన భర్తకే సేవలు చేసినను వారి సేవలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏనాడు మరిచిపోలేదు. పైగా వాటిని ఉపకారముగా భావించిరి. వాటిని గుర్తు చేసుకుంటూ ఎల్లప్పుడు కృతజ్ఞతలు తెలుపేవారు. తమ భార్యల సంపాధనను భక్షిస్తూ, నీకు నేను భార్య అనే ఒక స్థానమును కల్పించానని వారిపై ఉపకారము చేసినానని భావించు భర్తలందరికి ఈ వాక్యలో ఒక గుణపాఠము గలదు.

మక్కా పట్టణ అవిశ్వాసులు చేసిన దౌర్జన్యమును భరించలేక వలస వెళ్ళిన ముసల్మానులకు ఆశ్రయము కల్పించిన హబ్షా దేశపు రారాజు నజాషి చక్రవర్తి ఉపకారములను కూడ హుజూర్ (స) ఎల్లప్పుడు గుర్తుచేసుకునే వారు. మరియు తమ ఆచరణల ద్వారా, వాక్కుల ద్వారా కృతజ్ఞతలను కూడ తెలుపేవారు. ఒకసారి ఒక బృంధం నజాషి నుండి హుజూర్ (స) గారి వద్దకు చేరుకోగా, హుజూర్ (స) స్వయంగా వారిని స్వాగతించుటకు వేచి యుండిరి. స్వీగతించడం కోసం మేము నిలిచి ఉన్నచో చాలును కదా ! అని సహాబాలు (అనుచరులు) విన్నవించగా, మన అనుచర వర్గమును నజాషి చాలా గౌరవించే వారు. వారితో మర్యాద ప్రవర్తించెను. కావున వారి ఉపకారమునకు ఋణం తీర్చుకొనుటనే నేను ఇష్టపడుచున్నానని హుజూర్ (స) సమాధాన మిచ్చిరి.

( సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 72)

ఉత్తమ లక్షణాలను ప్రదర్శించుటలో కూడా వారు (స) ఎంతో ఆదర్శమును చూపిరి: హజ్రత్ హఫ్సా (ర) ఎత్తు తక్కువ విషయమును గూర్చి, ఒకసారి హజ్రత్ ఆయిషా (ర), ఏవో పదములు పలుకగా, ఒకవేళ ఆ పదాలను సముద్రములో కల్పినచో సముద్రము కూడ చెడుగా మారునని హుజూర్ (స) హెచ్చరించిరి

( సునన్ తిర్మజి, హదీస్ 2502)

పిల్లలకు క్రమ శిక్షణ మరియు ఉత్తమ లక్షణాలను నేర్పుటలో కూడ హుజూర్ (స) ఆదర్శముగా నిలిచిరి. ఒక అనుచరుడు అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ ఇట్లు ఉల్లేఖించెను. ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మా ఇంటికి వచ్చిరి. ఆ సమయంలో నేను బాలుడిని. నేను ఆడుకొనుటకు బయటకు వెళ్ళుచుండగా ఆమీర్ నీకు ఒక పదార్థమును ఇచ్చేదను ఇటు రమ్మని మా అమ్మ నన్ను పిలిచెను. ఆ పిలుపును వినిన ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు నిజముగా పిల్లవాడికి ఇవ్వ దలుచుకున్నారా? అని ప్రశ్నించగా, మా తల్లి గారు ఖర్జూర పండు ఇచ్చేదనని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నీవు బాలుడికి ఇచ్చే ఉద్దేశం లేకున్నను కేవలం నీ వద్దకు పిలుచుకొనుటకే అలా చెప్పినచో అది అబద్ధము అనబడును. అబద్ధము పలుకడం పాపం. దేవుని దృష్టిలో కూడ చాలా పెద్ద పాపముగా పరిగణించబడును.

( సునన్ అబూ దావూద్, కితాబుల్ అదబ్, హదీస్ 4991)

తమను విశ్వసించు వారిలో నిజాయితిని స్థాపించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రామాణికమును సూచించెను. పొరుగు వారితో మర్యాదగా ప్రవర్తించవలెనని కూడ ఇస్లాం బోధించినది. ఈ విషయంలో వారు ఏ విధముగా శిక్షణను ఇచ్చిరో చూడుము. నేను మంచి వాడనని నాకు ఏలా తెలుస్తుందని ఒకసారి ఒకరు హుజూర్ (స) ను ప్రశ్నించగా, నీ పొరుగు వారు నీ గూర్చి మంచివాడవని పొగిడినచో నీవు మంచివాడవు, ఒకవేళ చెడ్డవాడివని అనుకుంటున్నచో నీవు చెడ్డవాడివని గుర్తించమని సమాధానం ఇచ్చిరి.

( సునన్ ఇబ్నే మాజా, కితాబు జ్జహద్ హదీస్ సంఖ్య 4222)

ఇవి కేవలం కొన్ని ఉదాహరణలే. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శ ప్రాయమైన జీవితపు కొన్ని ఉదాహరణలను నేను మీ ముందు ప్రస్తావించాను. ఏ విశిష్టతలోనైన వారు (స) శిఖర స్థాయికి చేరుకునిరి. తమను విశ్వసించు వారిలో కూడ హుజూర్ (స) ఈ ప్రామాణికమునే చూడదలచిరి. అల్లాహ్ తాలా మనందరిని కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శ ప్రాయమైన మార్గముపై ఆచరణాత్మకముగా నడుస్తూ, వారి(స)ని అనుసరించు భాగ్యమును కల్గించు గాకా! తన కరుణను మనపై కురిపించు గాకా!.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశమును మీకు వినిపించెదను. వారు (అ) ఇట్లు తెల్పిరి: ఒక వ్యక్తి తన ఉనికి ద్వారా, తన లక్షణాల ద్వారా, తన సుగుణాల ద్వారా, తన ఆచరణల ద్వారా, తన ఆలోచనల ద్వారా, నది ప్రవాహం వలే ఉరకేలిస్తున్న తన ఆధ్యాత్మిక మరియు పవిత్ర శక్తుల ద్వారా వివేకవంతుడని తన విజ్ఞానం ద్వారా, ఆచరణల ద్వారా, సత్యత ద్వారా, స్థిరత్వం ద్వారా నిరూపించినచో అతడు పరిపూర్ణ మానవుడన బడెను. .... అలాంటి మానవుడు, అందరి కన్న పరిపూర్ణుడు, మానవులలోనే సంపూర్ణుడు, ప్రవక్తలలోనే ఉన్నతుడు, శ్రేష్టమైన శుభములతో వచ్చెను. వారి రాక, ఆధ్యాత్మిక జీవితమునకు, పుణ్యాపాపములకు మూలమవగా, ప్రపంచములో ప్రథమ ప్రళయ కాలం ప్రారంభమయ్యేను. నిర్జీవ స్థితిలో గల ఒక ప్రపంచమంతయు వారి రాక వలన జీవం పోసుకున్నది. ఆ శుభప్రదమైన ప్రవక్త, ప్రవక్తలకు నాయకుడు, పుణ్యాత్ములకు మార్గదర్శకుడు, సందేశహరుల సంఘటికులు , పూజ్యనీయులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు. ఓ దైవమా! ఆ ప్రియతమ నాయకునిపై ప్రపంచము సృష్టించ బడినప్పటి నుండి ఇంత వరకు ఎవరిపై కురిపించని సలాములు, దురూదులు వారిపై కురిపించుము. ఒకవేళ ఇంతటి మహోన్నత్తుడైన మన ప్రవక్త ఈ ప్రపంచములో అవతరించనిచో, వారి కన్న ముందు అవతరించిన చిన్న స్థాయి గల

ప్రవక్తలు ఉదా॥ యూనుస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడైనా ఏసు, మలాకి, యహయా, మరియు జకరియ్యా, వంటి ప్రవక్తలు, ఒకవేళ వీరందరు దేవుని ప్రేమికులు, పావనులు, అతని అనుగ్రహమును పొందిన వారే అయినను వారి సత్యమును గూర్చి మన వద్ద ఎలాంటి ఆధారము ఉండేది కాదు. నేడు ప్రపంచములో వీరందరు సత్యవంతులుగా గుర్తించ బడుచున్నారనగా, అది కూడ ఈ మహోన్నతమైన ప్రవక్త ఉపకారమే.

**"అల్లాహుమ్మ సల్లె వ సల్లిమ్ వ బారిక్ అలైహి వ ఆలిహీ వ అస్హాబిహి అజ్మ ఈన్"**

(అత్మామే హుజ్జత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 308)

దుఆ చేయండి.

( హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు చేతులు ఎత్తి సామూహిక దుఆ చేయించిరి. దుఆ తరువాత హుజూర్ గారు అధ్యక్ష స్థానంలో తిరిగి ఆసీనులైరి. ఆ తరువాత ఖాదియాన్ వారు పద్యములు వినిపించగలరని అనుమతి నిచ్చిరి. హుజూర్ గారి అనుమతి వలన యువకులు, బాలలు, బాలికలు, వివిధ బృంధాలుగా ఏర్పడి పద్యాలు వినిపించిరి. పద్యములు వినిపించిన తరువాత హుజూర్ గారు లండన్ సభికులకు ఇప్పుడు నమాజ్‌లు సల్పబడును. ఆ తరువాత భోజనం వడ్డించబడునని తెల్పిరి. మరల హుజూర్ గారు ఖాదియాన్ జల్సాలో పాల్గొన్న వారి సంఖ్య 14,242మంది అని తెల్పుచూ ఇండోనేషియా నుండి ఒక ప్రత్యేక చార్టడ్ విమానం ద్వారా ఖాదియాన్ జల్సాలో పాల్గొనుటకు అతిథులు వచ్చినట్లు, మరియు లండన్‌లో జల్సా కార్యక్రమములో పాల్గొన వారి సంఖ్య 5,230 మంది అని తెల్పిరి.)

✪✪✪✪✪

## محمدﷺ پر ہماری جاں فدا ہے

హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి యల్లాహు అనుహు గారి పద్యము

محمدؐ پر ہماری جاں فدا ہے
کہ وہ کوئے صنم کا رہنما ہے

مرا دل اُس نے روشن کردیا ہے
اندھیرے گھر کا وہ میرے دیا ہے

خبر لے اے مسیحاؑ دردِ دل کی
ترے بیمار کا دم گھٹ رہا ہے

مرا ہر ذرّہ ہو قربانِ احمد
مرے دل کا یہی اک مدعا ہے

اُسی کے عشق میں نکلے مری جاں
کہ یادِ یار میں بھی اک مزا ہے

محمدؐ جو ہمارا پیشوا ہے
محمدؐ جو کہ محبوبِ خدا ہے

ہو اُس کے نام پر قربان سب کچھ
کہ وہ شاہنشہِ ہر دو سرا ہے

اُسی سے میرا دل پاتا ہے تسکیں
وُہی اک راہِ دیں کا رہنما ہے

مجھے اس بات پر ہے فخر محمودؔ
مرا معشوق محبوبِ خدا ہے

## ఆణి ముత్యాలు

మనము సమ దృష్టితో చూసినచో ప్రవక్తల పరంపరలో అత్యున్నత ఘనతను సాధించిన ప్రవక్తగా, సదా నామ స్మరణం చేయబడు ప్రవక్తగా, అమితమైన దైవ ప్రేమను పొందిన ప్రవక్తగా కేవలం ఒక్కరినే అంగీకరించ గలము. అనగా, ప్రవక్తల నాయకుడు, సందేశ హరుల గౌరవ కారకుడు, అవతార పురుషుల తల మానికం, ఇవియే గాకా ఎవరి నీడలో పది రోజులు ప్రయాణించినచో గతంలో వేయ్యి సంవత్సరములు ప్రయాణించిన కూడ లభించని తెజస్సును పొందగలమో వారినే. వారి నామమే ముహమ్మద్ ముస్తఫా, అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం.

**(సిరాజె మునీర్, రూహానీ ఖజాయిన్ సంపుటి 12, పుట 82)**

ఆ సర్వోన్నతమైన తేజస్సు మానవునికి ఇవ్వబడినది. అనగా పరిపూర్ణ మానవునికి, అది దేవ దూతలలో లేదు, నక్షత్రములలో లేదు, సూర్యునిలో లేదు, చంద్రునిలో లేదు, భూమండలపు నదులలో, సముద్రాలలో లేదు, అది ముత్యాలలో, పగడాలలో, వజ్ర వైడుర్యాలలో, మణి మాణిక్యాలలో, రత్నాలలో కూడ లేదు, ఏమైనను అది భూమ్యాకాశపు ఏ వస్తువులలో లేదు, కేవలం మానవునిలోనే గలదు. అది కూడ పరిపూర్ణుడైన మానవుడిలో, అనగా, పరిపూర్ణుడు, నైనుణ్యుడు, సర్వోన్నతుడు, సర్వశ్రేష్టుడైన మానవుడు, మన ప్రియతమ నాయకుడు, దైవాంశ సంభోదకుడు, సృష్టికి మూల కారకుడు, ప్రవక్తల పరంపర లక్ష్యసాధకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలోనే గలదు.

ఆ తేజస్సు ఆ మహా పురుషుడికే ప్రసాదించబడినది. పిదప క్రమ క్రమముగా వారి లక్షణాలను అలవర్చుకొనిన వారందరికి.... ప్రసాదించబడినది.

**(ఆయినాకమాలాతే ఇస్లాం,రూహానిఖజాయిన్ 5, పుట 160-161)**


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరవున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర
# (నీతి నిజాయితి రూపంలో)

ఉపన్యాసకులు : ముహమ్మద్ ఇనాం ఘోరి గారు. ( నాజిర్ ఆలా ఖాదియాన్ )

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا كُوۡنُوۡا قَوّٰمِيۡنَ لِلّٰهِ شُهَدَآءَ بِالۡقِسۡطِ وَلَا
يَجۡرِمَنَّكُمۡ شَنَاٰنُ قَوۡمٍ عَلٰٓى اَلَّا تَعۡدِلُوۡا ؕ اِعۡدِلُوۡا هُوَ اَقۡرَبُ لِلتَّقۡوٰى

అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతి పట్ల మీకు యున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. ఇది ధర్మమునకు అత్యంత సమీపము.

(అల్ మాయిదహ్:9)

'అదల్ ' ప్రాథమిక అర్థమేమనగా ఇరువైపుల సమానత్వము. అతి అల్పము కాక మధ్యేమార్గమును అవలంభించుటయే 'అదల్' అనబడును.

పవిత్ర ఖుర్ఆన్‌లో న్యాయము. నిజాయితి కొరకు 'ఖిస్త్' అను పదము కూడ వచ్చినది. ఇప్పడే పఠించిన అల్‌మాయిదహ్ అధ్యాములోని 9వ సూక్తిలో కూడ అదల్, ఖిస్త్ అను రెండు పదములు వాడబడినవి. ఈ రెండు ఒకే అర్థము కలిగియున్నవి. కాని వీటిలో స్వల్ప తేడా ఏమనగా ఇద్దరు వ్యక్తులతో సమానంగా వ్యవహరించినచో అదల్ అనబడును. కాని ఖిస్త్‌లో ఇతరునితో పోటీ యుండును. అనగా మరొకరి హక్కులను, అవసరాలను ఎలాంటి తగ్గుదల చేయకుండా పూర్తిగా చెల్లించుట.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయమున అరబ్ దేశ స్థితి ఎట్లుండెననగా అక్కడ న్యాయము, నిజాయితి నామరూపాల్లేకుండా పోయెను. Might is rigth అనగా బలమున్న వానిదే సొమ్ము అను చట్టము కొనసాగుచుండెను. సమాజము పాచీన ఆచారములు, అలవాట్లలో పడియుండెను. జాతుల మధ్య యుద్ధము సర్వసాధారణమై యుండెను. సహచరులకు ఒక్క పిలుపు ఇస్తే చాలు సంవత్సరముల కొద్ది ప్రతీకార హత్యల పరంపర కొనసాగేది. ప్రతిపక్ష ఒంటెను హతమార్చిన ప్రతీకారముతో మొదలైన బసూస్ యుద్ధము 40 సం॥ల వరకు పరస్పరం హత్యల పరంపర కొనసాగినది. స్త్రీ, పురుషులను బంధించి బానిసలుగా మార్చుకొను ఆచారము మామూలై పోయెను. స్త్రీలకైతే అనగా కూతురు పరంగా గాని, భార్య పరంగా గాని, తుదకు తల్లి పరంగా గాని ఎలాంటి వ్యక్తిత్వము లేకుండెను. ఇటువంటి సమాజములో అల్లాహ్ తఆలా తరపున మానవపరోపకారి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. పవిత్ర ఖుర్ఆన్ శాసనము అవతరించడం మొదలయ్యెను. క్రమ క్రమంగా జంతువులను మానవులు, మానవులను సత్‌ప్రవర్తన గల మానవులు, సత్‌ప్రవర్తన గల మానవులను దైవభీతి గల మానవులు, దైవభీతి గల మానవులను దైవ రూపులు గల మానవులుగా మార్చు మహిమ ప్రత్యక్షమయ్యెను.

అహ్మదియ్య జమాఅత్ సంస్థ వ్యవస్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం గారు ఈ మహిమను తమ పద్యములో ప్రస్తావించుచు ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں — وحشیوں میں دین کو پھیلانا یہ کیا مشکل تھا کار
پر بنانا آدمی، وحشی کو ہے اک معجزہ — معنیٔ رازِ نبوت ہے اسی سے آشکار

అనగా ఈ ప్రవక్త సంపూర్ణుడు కాడని యూరప్ అవివేకులందురు. మూర్ఖులలో ధర్మమును వ్యాపింపజేయుట కష్టమైన పనేమి కాదు. కాని మూర్ఖున్ని మానవునిగా తీర్చిదిద్దడమే ఒక మహిమ. ప్రవక్తృత్వ భావము దీనితోనే స్పష్టమగును.

ఇదే విధముగా తమ అరబ్బి పద్యములో ఇట్లు పేర్కొనిరి.

صَادَفْتَهُمْ قَوْمًا كَرَوْثٍ ذِلَّةً ۔ فَجَعَلْتَهُمْ كَسَبِيْكَةِ الْعِقْيَانِ

అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అరబ్ జాతిని నీచమైన పేడ వలె పొంది తమ పవిత్ర శక్తితో, తమ శిక్షణ ప్రభావముతో వారిని స్వర్ణ కంకణముగా మార్చి వేసిరి.

గౌ॥ శ్రోతలారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితిని వివరించుట ఒక రకంగా కష్టమే. ఎందుకనగా ప్రతి సందర్భమున వారు న్యాయమును దాటి ఉపకారమునుకు చేరుతారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రుణము తీసుకొని తిరిగి ఇచ్చేటప్పడు ఎప్పడైనా ఎక్కువ ఇవ్వని సందర్భమే లేదని చెప్పచుంటారు.

ఈ సంక్షిప్త పరిచయం తరువాత నేను న్యాయము, నిజాయితి అంశములో మొట్ట మొదటగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ జీవితము గురించి కొంచమైనా చెప్పదలచినాను. ఎందుకనగా తమ గృహములో న్యాయము, నిజాయితిని పాటించని వ్యక్తి సమాజములో ఈ లక్షణములో ఎలా ఉత్తమ ఆదర్శముగా నిలువగలుగును.

మన నాయకులైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము చూడండి! దివారాత్రులు దైవ శాసనము అవతరించుచున్నది. ఖాతమ్మున్నబియ్యీన్ స్థాయి లభించినది. قَابَ قَوْسَيْنِ اَوْ اَدْنٰى శుభవార్త లభించినది. వారి పవిత్ర హస్తమును అల్లాహ్ తఆలా తన హస్తముగా పేర్కొనెను. మీకు అల్లాహ్ ప్రేమ కావలసినచో ఈ ప్రవక్త సల్లం అనుసరణ, ప్రేమ అనివార్యమని సకల జనులకు సందేశము అందించబడుచున్నది. కాని రెండవ వైపు వారి స్థితి ఎట్లుండెననగా వారిట్లు తెలిపిరి. اَنَا النَّبِيُّ لَا كَذِبْ నేను నిస్సందేహముగా దేవుని ప్రవక్తను, అతని సన్నిహితున్ని. ఇందులో ఎలాంటి అనుమానము, అతిశయోక్తి లేదు. కాని దీనికి తోడు ఇంకను ఇట్లనిరి. اَنَا ابْنُ عَبْدِ الْمُطَّلِبْ నేను ఒక దాసున్ని, అబ్దుల్ ముత్తలిబ్ కుమారున్ని.

మరో సందర్భమున ఇట్లనిరి. وَاللّٰهِ مَا اَدْرِيْ وَاَنَا رَسُوْلُ اللّٰهِ مَا يُفْعَلُ بِهٖ నిశ్చయముగా నేను అల్లాహ్ ప్రవక్తను. అయినను నాతో ఏలా వ్యవహరించబడునో తెలియదని నేను దైవ ప్రమాణముగా తెలుపుచున్నాను.

రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు నేను విన్నానని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. ఎవరిని అతని కర్మ స్వర్గములో చేర్పించదు. ఓ రసూలుల్లాహ్! మీరు కూడ మీ కర్మల కారణముగా స్వర్గములో ప్రవేశించరా ! అని ప్రజలు అడగగా వారిట్లనిరి. وَلَا اَنَا اِلَّا اَنْ يَتَغَمَّدَنِيَ اللّٰهُ بِفَضْلِهٖ وَرَحْمَتِهٖ అవును అల్లాహ్ శుభము, అతని కరుణ నన్ను ఆవహించనిదే నేను కూడ నా కర్మల వలన స్వర్గములో ప్రవేశించను.

⌑ వారి సంసార జీవితమును పరిశీలించగా మొట్ట మొదటగా ఒక ధనవంతురాలు, అనుభవజ్ఞురాలు, అన్ని తెలిసిన 40 సం॥ల ఒక స్త్రీ హజ్రత్ ఖదీజా (రజి.) ప్రస్తావన ముందుకు వచ్చును. ఆమె ఒక 25 సం॥ల యువకుని సత్కార్యము, ధర్మబద్ధత, నీతి, నిజాయితి చర్చ విని మాత్రమే కాక తమ వ్యాపార సరుకులను అతని వెంట

పంపి అతని నిజాయితిని పరీక్షించిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నికాహ్ కొరకు సందేశము పంపిరి. వివాహము అయిన తరువాత వారి మధ్యేమార్గ, నిష్కల్మషముతో నిండిన జీవితము, వారి గొప్ప సద్గుణములతో లబ్ది పొంది అల్లాహ్ తఆలా తరపున మొదటి సువార్తవాణి అందగానే సహృదయముతో వారిని విశ్వసించిరి. వారికి ఈ ప్రవక్తృత్వ సందేశము అందగానే వారి ఆందోళనను దూరము చేయుచు ఇట్లు ప్రోత్సహించిరి. ఓ నా యజమాని! మీరెందుకు ఆందోళన చెందుచున్నారు. మీరెన్నడు విఫలము కారు. అల్లాహ్ ప్రమాణముగా నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

كَلَّا وَاللهِ لَا يُخْزِيكَ اللهُ أَبَدًا إِنَّكَ لَتَصِلُ الرَّحِمَ وَتَقْرِي الضَّيْفَ
وَتَحْمِلُ الْكَلَّ وَتَصْدُقُ الْحَدِيثَ وَتَكْسِبُ الْمَعْدُومَ وَتُعِينُ عَلَى نَوَائِبِ الْحَقِّ

అనగా అల్లాహ్ తఆలా మిమ్ములను ఎన్నడు విఫలము చేయడు, మీరు బంధువులకు మర్యాదలు చేస్తారు, బలహీనుల భారమును మోస్తారు, ప్రపంచములో కనుమరుగైన ప్రవర్తనలు మీలో గలవు, ఆతిథ్యమిచ్చుటలో ఎవరు మీకు సాటి లేరు. ప్రజల నిజమైన బాధలలో వారికి సహాయము చేస్తారు.

హజ్రత్ ఖదీజా (రజి.) త్యాగము, విశ్వసనీయతను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితములో సదా గౌరవముతో చూసినారు. మరణము తరువాత కూడ సదా ఆప్యాయత, ప్రేమపూర్వక భావాలతో గుర్తుంచుకున్నారు. గృహములో ఎప్పడైనా జంతువును బలిదానమిచ్చినచో దాని మాంసము హజ్రత్ ఖదీజా (రజి.) స్నేహితురాళ్లకు కూడ పంపాలని ఆదేశించేవారు.

⌑ వారి మరో పవిత్ర భార్య గురించి ప్రస్తావింతును. హజ్రత్ సఫ్యా బిన్తె హుయ్యి యూదుల జాతులైన బనూ నజీర్, బనూ ఖురైజకు చెందిన రాజకుమారి. ఖైబర్ యుద్ధములో వారి తండ్రి, సోదరుడు, భర్తతో పాటు ఇంకా అనేక బంధువులు హతమైరి. అతి దుఃఖకర స్థితిలో బందీ అయి సఫ్యా వచ్చిరి. ఈ రాజకుమారి మీకు తప్ప మరొకరికి భావ్యకారని అనుచరులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సత్కరించి, మీరు మీ ధర్మమును పాటించ దలచినచో పాటించవచ్చునని అనిరి. కాని అల్లాహ్, అతని ప్రవక్తను అనుసరించినచో మీకు మేలు జరుగునని అనిరి. నేను మిమ్ములను సత్యులుగా భావించుచున్నాని సఫ్యా అనిరి. నిస్సందేహముగా నేను సత్యుడనే కాని నిర్ణయించుకునే అధికారము మీకు గలదని వారనిరి. అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాంను సఫ్యా స్వీకరించిరి. అందుకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వాతంత్ర్యము ప్రసాదించిరి. దీని తరువాత కోరినచో సఫ్యా తమ కుటుంబ సభ్యుల వైపు పోవచ్చును లేదా తమ నికాహ్‌లో రావచ్చునని వారు ఆమెపై నిర్ణయము వదిలిపెట్టిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నికాహ్‌లో రావడానికే హజ్రత్ సఫ్యా ఇష్టపడిరి. ఇలా వారి ఇష్టపూర్వకముగా వారితో నికాహ్ జరిగినది. వారి స్వాతంత్ర్యమునే వారికి మెహర్ హక్కుగా నిర్ణయించిరి.

హజ్రత్ సఫ్యా రజి. ఇట్లు తెలిపిరి. నేను బంధీగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరైనప్పడు వారి కంటే ఎక్కువ అయిష్టమైన వ్యక్తి మరొకరు లేకుండిరి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికిట్లు తెలిపిరి. మీ జాతి ముస్లిములతో ఈ రకంగా వ్యవహరించెను. నీ తండ్రి నాకు వ్యతిరేకంగా అరబ్ మొత్తమును సమకూర్చి తీసుకొచ్చెను. మాపై మొదటగా దాడి కూడ అతడే చేసెను. కావున విధి లేక మీ జాతితో యుద్ధము చేయవలసి వచ్చెను. ఈ వాస్తవాలను విని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితి, అనంతరం వారితో చేయబడిన సత్యవవహారము, ఉపకారము వలన వారెంతగా ప్రభావితమైనారనగా వారిట్లు తెలిపిరి. "నేను వారి వద్ద నుండి నిలబడినప్పడు వారి కంటే ఎక్కువ ప్రియమైన వ్యక్తి మరొకరు లేకుండెను." (అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్.) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ.

గౌ॥ శ్రోతలారా! మదీనా కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వయసు 50 సం॥లు దాటెను. కాని శిక్షణ, జాతీయ అవసరాల కొరకు మాత్రమే వారు బహుభార్యలను వివాహమాడవలసి వచ్చెను. ఏక కాలంలో వారి సంరక్షణ, శిక్షణలో తొమ్మండుగురు భార్యలుండిరి. కాని ఎన్నడు వారి బాధ్యతల నుండి ఆందోళన చెందలేదు. ఎంతో మంచి ఏర్పాట్లతో, గొప్ప న్యాయముతో, నీతి, నిజాయితితో అందరి హక్కులు చెల్లించిరి. అందరిని ఒప్పించిరి. అస్ర్ నమాజ్ తరువాత తమ వంతు యున్న భార్య గదికి మగతా భార్యలందరిని పిలిపించుకునేవారు. ఒక్కో సారి స్వయముగా వారే అందరి భార్యల గదులకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకునేవారు.

ఈ పవిత్ర భార్యలందరి మధ్య సమానత్వము, న్యాయముగా వ్యవహరించినను వారిట్లు దుఆ చేసేవారు. మానవునిచే సాధ్యమైనంత వరకు నేను వీరితో న్యాయముగా వ్యవహరించిన విషయము నీకు తెలుసు. ఓ అల్లాహ్! హృదయముపై నాకు అధికారము లేదు. ఏదేని ప్రతిభ, సామర్థ్యము వలన నా హృదయము ఒకరి వైపు మ్రొగ్గినచో నన్ను క్షమించుము.

ఆరంభములో నేను అరబ్బుల మూర్ఖత్వము, క్రూరత్వము, హింసను ప్రస్తావించినాను. వారిలోని కొందరు వివేకులు ఇట్లు భావించిరి. శక్తివంతుడు బలహీనున్ని అణగదొక్కుట చాలా దౌర్జన్యము, తరచుగా జరిగే అంతర్యుద్ధములు, దోపిడీల వలన వందలాది గృహములు నాశనమైనవి, వేల కొద్ది పిల్లలు అనాథలైరి, ఇలా కొనసాగినచో దేశమంతా నాశనగును. కనుక ఈ క్రూరము, హింస నుండి మోక్షము పొందుటకు ఏకము కావలెను. కొందరు నాయకులు అనగా ఫజల్ బిన్ హారిస్, ఫజల్ బిన్ వదాఅ, ఫజల్ బిన్ ఫతాలా మొ॥ వారు కలిసి పరస్పరం ఒక ఒప్పందము చేసుకొనిరి. ఇందులో ఇట్లు ప్రతిజ్ఞ చేసి ప్రమాణము చేసిరి. అనగా పీడితునికి సహాయము చేయవలెను, హక్కు ఉల్లంఘించబడిన వారి హక్కు ఇప్పించెదము. ఈ ప్రమాణము చేయువారిలో అధికుల పేరుతో ఫజల్ అని యున్నందున ఈ సమితి పేరు హిల్ఫుల్ ఫుజూల్ అని పెట్టబడెను. కాని ఈ ఒప్పందము కూడ నీటి బుడగగా మాత్రమే ఋజువైనది. దీనిని ఆచరించు భాగ్యము ఎవరికి లభించలేదు. తుదకు హర్బె ఫుజ్జార్ మొ॥ అంతర్యుద్ధములలో చాలా మంది హతమైనప్పడు ఖురైషీయులలోని కొందరు పెద్దలు హిల్ఫుల్ ఫుజూల్‌ను మరల ప్రారంభించదలచిరి. అనంతరం ఖురైష్ నాయకుల ఒక సమావేశము జరిగినది. ఇందులో బనీ హాశిమ్, బనీ అసద్, బనీ జుహైరహ్, బనీ తమీమ్ మొ॥ వారు పాల్గొనిరి. ఈ నాయకులతో పాటు మన నాయకులు హజ్రత్ అక్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వసల్లం కూడ పాల్గొనిరి. అప్పడు వారు నవయువకులుగా యుండిరి. కాని ఈ ఒప్పందమును పునఃప్రారంభించినను ఏ వ్యక్తి కూడ తమ మూర్ఖత్వ ఆచారములను వీడి పీడితునికి సహాయము చేయు అనుగ్రహము పొందలేదు. దుఃఖితుని హక్కు చెల్లించుటకు కృషి చేయలేదు. ఈ ఒప్పందమును ఆచరించు అనుగ్రహము ఎవరికైనా లభించనదంటే కేవలం మన నాయకులు హజ్రత్ అక్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వసల్లం గారికే లభించినది.

ప్రవక్తృత్వ ప్రకటన తరువాత ఒక సంఘటన ఇట్లు జరిగినది.

ఖురైష్ నాయకులు గుమికూడిన ఖానా కాబా వద్దకు ఒక గ్రామీణుడు వచ్చి, అబూజహల్ నా కొంత నగదును పెట్టుకొని తిరిగివ్వడం లేదు, కనుక మీరు నాకు సహాయము చేయండి అని అనెను. వారు బాధించు ఉద్ధేశముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహము చిరునామా చెప్పి అతని వద్దకు వెళ్లినచో అతడు నీకు సహాయము చేయవచ్చునని అనిరి. సహాయము చేయు ఉద్ధేశముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లినచో నవూజుబిల్లాహ్ అబూజహల్ వారిని అవమానించును. వెళ్లనిచో ఫిల్ఫుల్ ఫుజూల్ ఒప్పంద పునఃప్రారంభములో మీరు కూడ యుండిరి. కనుక సహాయము చేయుటకు ఎందుకు వెళ్లలేదని అనగలమని దుష్టులు భావించిరి.

ఏది ఏమైనప్పటికి ఆ వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తన గోడు వినిపించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే అతని వెంట బయలుదేరి అబూజహల్ ఇంటికి చేరుకొనిరి. అబూజహల్ బయటికి రాగానే నీవు ఇతని రుణము ఎందుకు చెల్లించడం లేదని అనిరి. అతడు వెంటనే తిరిగి ఇంట్లోకి పోయి, నగదు తీసుకొచ్చి ఇచ్చి వేసెను. ఆ గ్రామీణుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కృతజ్ఞత తెలిపి తిరిగి వెళ్లిపోయెను.

ఖురైష్ నాయకులకు ఈ విషయం తెలియగానే వారు అబూజహల్‌ను తిట్టడం మొదలు పెట్టిరి. మమ్ములను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా ప్రోత్సహించుచుంటావు, కాని మేము వారిని నీ ఇంటికి పంపగానే నీవు అతనితో భయపడి నగదు చెల్లించితివి. అప్పడు అబూజహల్ ఇట్లనెను. ఏమి జరిగినదో నేను మీకేమి చెప్పగలను. వారు నా ఇంటి గడపకు రాగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుడి ఎడమ వైపు రుండు క్రూర ఒంటెలు నిలబడి యున్నట్లు చూసినాను. నేను కొంచమైనా దాటవేసినచో అవి నన్ను చీల్చి వేయుటకు సిద్ధముగా యుండెను. అందుకే అతని ఆదేశమును పాటించకుండా యుండడానికి నాకు మరో దారి లేకుండెను. ఇది పీడితుల సహాయకులు, నీతి, నిజాయితికి మారు రూపమైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణాత్మక ఉదాహరణ. ఇందుకు అల్లాహ్ తఆలా సహాయ, సహకారా గొప్ప మహిమ కూడ తోడయ్యేను. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّآلِ مُحَمَّدٍ

سبحان الله وبحمده سبحان الله العظيم

గౌ॥ శ్రోతలారా! మానవుడు సహజంగానే ఇతరుని బాధను చూసి దయ తలచును. ఒక నేరస్తునికి కూడ శిక్ష పడినచో బాధ పడును. ఏదో ఒక రకంగా అతన్ని శిక్ష నుండి తప్పించాలని ప్రయత్నించును. రహ్మాతుల్లిల్ ఆలమీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి దయామయుడు, పరోపకారి అని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా సాక్ష్యమిచ్చెను. కాని ఏ జాతుల ప్రవర్తనలు దిగజారునో అవి వివిధ రకాల పాపములలో నిమగ్నమగును. వాటిలో పెద్దలు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి తప్పించుకొను ఆచారము పెరిగిపోవును. కేవలం నిరుపేదలు, నిస్సహాయులు మాత్రమే శిక్షలు అనుభవింతురు. కాని హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం రహ్మాతుల్లిల్ ఆలమీన్, దయామయుడు, పరోపకారి అయినను ఇస్లాం శాసన ఆదేశములను అమలు పరచుటలో చాలా స్వాభిమానము కలిగియుండిరి. నీతి, నిజాయితిని ఎన్నడు వీడేవారు కాదు. బుఖారి షరీఫ్‌లో హజ్రత్ ఆయిషా (రజి.) ఒక కథనము ఇట్లు తెలిపిరి.

బనూ మఖ్జూమ్ జాతికి చెందిన ఫాతిమా నామము గల ఒక మహిళ దొంగతనమునకు పాల్పడెను. ఈ మహిళ సమస్యలో కాస్త మెతక వైఖరి పాటించగలరని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సిఫారసు చేయాలని భావించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా ప్రియమైన ఉసామా బిన్ జైద్‌ను సిద్ధము చేసి పంపిరి. వారు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తో ఈ విషయమును ప్రస్తావించిరి. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును గట్టిగా నివారించిరి. వారి ముఖము ఎర్రగా మారిపోయెను. వారిట్లనిరి. "తమలో ఒక ధనికుడు దొంగతనము చేసినచో వదిలి పెట్టి నిరుపేద దొంగతనము చేసినచో అతని చేతులు కోసివేసే అలవాటు ఇస్రాయిల్ సంతతిలో యుండెను. కాని నా పరిస్థితి ఏమనగా ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పచున్నాను. ముహమ్మద్ కుమార్తె ఫాతిమా కూడ దొంగతనము చేసినచో నేను ఆమె చేతులు కోసివేసేవాడిని."

⌑ బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన బంధీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ కూడ యుండిరి. బంధీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ రజి. అప్పగించబడెను. వారు హజ్రత్ అబ్బాస్‌తో సహా ఖైదీలందరి తాళ్లను గట్టిగా బిగించిరి. వారు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే బంధించబడిరి. కనుక అబ్బాస్ మూలుగుచుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన అబ్బాస్ మూలుగును విని కలత చెందగా వారి నిద్ర మటుమాయమయ్యేను. అన్సార్‌కు ఏదో ఒక విధముగా ఈ విషయము తెలిసినది. వారు హజ్రత్ అబ్బాస్ తాళ్లను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. వెంటనే అబ్బాస్ మూలుగు శబ్దం ఎందకు రావడం లేదని వారగిడిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ బాధను గమనించి వారి తాళ్లను వదులు చేసినాము. అప్పడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది న్యాయమునకు విరుద్ధము. ఇతర బంధీల తాళ్లను కూడ వదులు చేయండి. లేనిచో అబ్బాస్ తాళ్లను కూడ బిగించుము. అప్పడు అనుచరులు అందరి తాళ్లను వదులు చేసిరి.

⌑ హునైన్ యుద్ధములో 24 వేల ఒంటెలు, 40 వేల మేకలు, 4 వేల ఓఖ్య చాందితో పాటు 6 వేల ఖైదీలు ముస్లిముల చేతికి చిక్కిరి. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా ఖైదీలు, బనూ అబ్దుల్ ముత్తలిబ్ ఖైదీలను ఎలాంటి పరిహారము తీసుకోకుండానే విడిచిపెట్టుచున్నాను. అన్సార్, ముహాజిర్లు కూడ మేము కూడ ఎలాంటి పరిహారము తీసుకోకుండానే మా ఖైదీలకు స్వాతంత్ర్యము ప్రకటించుచున్నామని అనిరి. ఇక బనీ సలీమా, బనీ ఫరాజ మిగిలిపోయిరి. దాడి చేసిన శత్రువు (అదృష్టముతో చేతికి చిక్కిన) వారి పట్ల ఇంత దయ చూపడం వారి దృష్టిలో విచిత్రముగా యుండెను. వారు తమ భాగములో వచ్చిన ఖైదీలను విడిచిపెట్టలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించి, ప్రతి ఖైదీ ధర 6 ఒంటెలుగా నిర్ణయించిరి. ఈ ధరను నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించిరి. ఈ ధరను స్వయముగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించి ఇతర ఖైదీలను కూడ విడిచిపెట్టిరి.

ఈ సంఘటన ఒక వైపు వారి దయకు ఉదాహరణ కాగా మరో వాస్తవమును కూడ తెలుపును. అనగా కొందరు ఖైదీలు తమ బంధవుల వలె విడుదలై అతర ఖైదీలు అలాగే మిగిలిపోవడంను హుజూర్ సల్లం స్వభావిక న్యాయము ఇష్ట పడలేదు. కనుక ఇతర ఖైదీల ధరను చెల్లించి వారిని కూడ విడిచి పెట్టిరి.

¤ ఆఁహజ్రత్ సల్లం స్థాపించిన న్యాయ వ్యవస్థలో ఒక రాష్ట్ర ఉన్నతాధికారి, ఒక సాధారణ పౌరుడు సమానమే. ఒక వాజ్యములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునికి వ్యతిరేకంగా దావాదారునిగా వచ్చిరి. తమ దావకు అనుకూలంగా సాక్ష్యము ప్రవేశపెట్టాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసలంతో అనబడెను. ఇందులో హజ్రత్ ఖుజీమా బిన్ సాబిత్ (రజి.) హుజూర్ తరపున సాక్ష్యమిచ్చెను. దీని వివరణ సునన్ అబీ దావూద్‌లో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునితో ఒక అశ్వము కొనుగోలు చేసిరి. దాని ధర తీసుకోవడానికి అతన్ని తన వెంట రావాలని అనిరి. వారు వేగంగా రాగా అతడు నెమ్మదిగా వచ్చినందున వెనుక యుండిపోయెను. ప్రజలు అతన్ని కలిసి మాట్లాడగా వారు అశ్వము ధర ఎక్కువ చెప్పిరి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అశ్వమును కొనుగోలు చేసినారని వారికి తెలియదు. గ్రామీణుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పిలిచి మీరు అశ్వమును కొంటారా లేదా నేను మరొకరికి విక్రయించుకోనా ? అని అనెను. వారు ఆగి నేను నీతో ఈ అశ్వమును కొనలేదా ? అని అడిగిరి. గ్రామీణుడు లేదు. దైవ సాక్ష్యముగా నేను దీనిని మీకు విక్రయించలేదని అనెను. వారు విచిత్రముగా ఎందుకు కాదు ? నేను నీతో దీనిని కొన్నాను అనిరి. అయితే ఇందుకు సాక్ష్యము చూపగలరని గ్రామీణుడు అనెను. ఖుజీమా బిన్ సాబిత్ ఇట్లనిరి. మీరు దీనిని ఇతనితో కొనుగోలు చేసినారని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. వారు ఖుజీమా వైపు తిరిగి నీవు ఏ కారణముగా సాక్ష్యమిచ్చుచున్నావని అడిగిరి. ఓ రసూలుల్లాహ్! మీ ధృవీకరణ వలన అని వారు సమాధానమిచ్చిరి.

ఎంత విధేయుడు, విశ్వసనీయుడై యుండెనీ సాక్షి, ఎంత స్వచ్ఛీలుడు, సత్యుడై యుండెనీ సాక్ష్యము పొందిన వ్యక్తి.

اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّآلِ مُحَمَّدٍ

¤ హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల మధ్య గొప్ప న్యాయముతో తీర్మానము చేసేవారు. కాని దీనికి ఇట్లు హెచ్చరించేవారు కూడ. నేను కూడ ఒక మానవున్నే. మీ వివాదములను మీరు నా వద్దకు తీసుకొస్తారు. మీలో ఒకరు తన వాక్చాతుర్యము వలన తన వాదనను గట్టిగా ప్రవేశపెట్టినందున నేను అతని పక్షములో తీర్మానము చెప్పవచ్చును. కాని అక్రమంగా ఏదేని వస్తువు పొందినవాడు అగ్ని ముక్కను పొందినట్లే అగును. అతడు దానిని తీసుకపోవచ్చును లేదా విడిచిపెట్టవచ్చును. (బుఖారి)

¤ ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మూడు రకాల న్యాయమూర్తులుందురు. ఒకరు స్వర్గీయుడు, ఇద్దరు నరకవాసులు. సత్యమును గుర్తించి దాని ప్రకారము తీర్మానము చేయు న్యాయవాది స్వర్గీయుడు. సత్యమును గ్రహించి కూడ అన్యాయముగా తీర్పు చెప్పే న్యాయవాది నరకవాసి. ఇదే విధముగా ఆలోచించకుండా ప్రజల మధ్య తీర్పు చెప్పే న్యాయవాది కూడ నరకవాసే. (అబూదావూద్)

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. ఉల్లేఖించిరి. ప్రజల కొరకు న్యాయవాదిగా నియమించబడిన వ్యక్తి కత్తి లేకుండానే వధించబడెను.

(తిర్మిజి, అబూదావూద్)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అనస్ రజి. తెలిపిరి. న్యాయవాది పదవిని అడిగి తీసుకున్న వ్యక్తి తన మనసు ఊబిలో చిక్కుకొనును. ఈ పదవి బలవంతముగా ఇవ్వబడిన వ్యక్తిపై ఒక దేవదూత అవతరించును. అతడు అతన్ని సన్మార్గముపై నడిపించును.

(తిర్మిజి, అబూదావూద్).

ఏ ధనమును పంచిపెట్టుటలో రసూలె అక్రమం సల్లల్లాహు అలైహి వసల్లంనకు అధికారము యుండెనో అందులో కూడ న్యాయమును పాటించేవారు. కాని కొన్ని ప్రత్యేక కారణముల వలన ఒకరి హక్కును తగ్గించకుండానే మరొకరికి ఎక్కువ ఇచ్చేవారు. హునైన్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచుండగా కొందరు అరబ్ నాయకులకు ప్రాధాన్యతనిచ్చుచు సంతోషపెట్టుటకు వారిని బహుకరించిరి. ఈ బహుకరణ, కరుణ వలన ఆ అరబ్ నాయకులు ముస్లిములు కావడమే కాక వారి జాతులు కూడ ఇస్లాంలో చేరినవి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతరులు నాకు అధిక ప్రియులైనను నేను కొందరిని ఇస్లాంనకు దగ్గరగా చేయుటకై సంతోషపెట్టుటకు ఎక్కువ బహుకరిస్తాను. (బుఖారి)

కాని ఈ దానములో న్యాయముగా వ్యవహరించలేదని ఒక అవివేకుడు విమర్శించెను. ఈ విమర్శ గురించి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా ఇట్లు మాత్రమే అనిరి. అల్లాహ్, అతని ప్రవక్త న్యాయము చేయక మరెవ్వరు చేయుదురు. అల్లాహ్ తఆలా మూసా (అ) ను కరుణించుగాక! ఇంతకంటే పెద్ద విమర్శ వారిపై చేయబడెను. కాని వారు సహనము పాటించిరి. (బుఖారి).

ఇదే విధముగా మరో సందర్భమున యుద్ధములో లభించిన ధనమును పంచిపెట్టుట గురించి అక అన్సారీ ఇట్లు వివమర్శించెను. ఓ రసూలుల్లాహ్! ఇదేమి విచిత్రము. రక్తము మా ఖడ్గముల నుండి ప్రవహించగా ధనమును ముహాజిర్లలో పంచిపెట్టుచున్నారు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో అమోఘమైన సమాధానమిచ్చుచు ఇట్లనిరి. యుద్ధములో వచ్చిన ధనమును ముహాజిర్లు తీసుకొని పోగా మీరు అల్లాహ్ ప్రవక్తను మీ గృహములకు తీసుకపోవుటకు మీరు ఇష్టపడరా!

ఈ సమాధానముతో ఆ విమర్శకుడు నోరుమూసుకోవడమే కాక అన్సార్ సమూహాము మొత్తం అతన్ని నిందించసాగెను.

వాస్తవానికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడైనా ధనమును పంచిపెట్టుటలో కొన్ని ప్రత్యేక కారణముల వలన ఎవరుకైనా ప్రాధాన్యత ఇచ్చినారంటే అందులో కూడ న్యాయమును విడిచి పెట్టలేదు. ఆయా ధనములోని 5వ భాగమును పంచిపెట్టుటలో వారికి పూర్తి హక్కు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు యుండెను. కాని ఇందులో కూడ తనకు, తన చిరంజీవులకు కేటాయించేవారు కాదు. చాలా మంది ఖైదీలు రాగా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అవసరమున్న ప్రజలకు పంచుచున్నారని చూసిన వారి ప్రియమైన కూతురు ఫాతిమా రజి. తమ కుటుంబ అవసరాల కొరకు ఒక సేవకున్ని అడుగుచు అనగా ఇసుర్రాయి విసురుచు నా చేతులు బొబ్బిళ్ళు పడ్డాయని తెలిపిరి. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "అల్లాహ్ ప్రమాణముగా! నేను నీకు సేవకున్ని ఇచ్చి అహ్లె సుఫ్ఫ అనగా నిరుపేదలకు కడుపు కోత విధించలేను. వారు ఆకలితో అలమటించుచున్నారు. వారి ఆకలి తీర్చుటకు ధాన్యములు లేవు. నేను ఖైదీలను విక్రయించి నిరుపేదల ఆకలి తీర్చుతాను."

వారు తమ కూతురు కొరకు ఒక ఉపాయము సూచించిరి. అనగా ఫర్జ్ నమాజ్ తరువాత సుబ్‌హానల్లాహ్, అల్‌హందులిల్లాహ్, అల్లాహు అక్బర్‌ను పఠించుము. ఇది ఖైదీ, సేవకుని బహుమానము కంటే ఉత్తమము.

గౌ॥ శ్రోతలారా! నేను ఆరంభములో అల్ మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిని పఠించితిని. ఇందులో శత్రువుతో

కూడ న్యాయబద్ధంగా వ్యవహరించాలని బోధించబడెను. ఈ కోణములో పలు సంఘటనలను ప్రస్తావింతును.

ఒక సారి కొందరు అనుచరులను ముందస్తు సమాచారము తెలుసుకొనుటకు పంపబడెను. ఎందుకనగా యుద్ధ వాతావరణము యున్నందున పరిస్థితులపై నిఘా వుంచవలసి యుండెను. ఇంతలోనే శత్రువులోని కొందరు వ్యక్తులు హరమ్ హద్దులలో తారసపడిరి. మేము వీరిని ప్రాణాలతో విడిచిపెట్టినచో వీరు వెళ్ళి మక్కా వారికి సమాచామందింతురు. తద్వారా వారు మమ్ములను చంపివేస్తారనే ఆలోచనతో వారిపై దాడి చేసిరి. ఆ అవిశ్వాసులలో ఒకరు హతమయ్యెను. ఈ సమాచార బృందము తిరిగి మదీనా చేరుకోగానే వెనుకనే మక్కా వారు కూడ చేరుకొని మా ఇద్దరు వ్యక్తులు హరమ్‌లో హతమార్చబడినారని ఫిర్యాదు చేసిరి. వాస్తవానికి వీరు ఇంతకు ముందు కూడ హరమ్ లోపల ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దౌర్జన్యము చేసేవారు. ఈ విధముగా ఫిర్యాదు చేయుటకు వారికి ఎలాంటి హక్కు లేకుండెను. అయినను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయమును చూడండి! వారు మక్కావారితో ఇట్లనిరి. అవును మీతో అన్యాయము జరిగినది. కనుక వారి నష్టపరిహారము హతుల వారసులకు ఇప్పించిరి.

సులహ్ హుదైబియా నిబంధనలలో ఒక నిబంధన ఇట్లుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేరదలచిన వ్యక్తి చేరవచ్చును. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని ఎవరైనా మక్కా వచ్చినచో అతన్ని తిరిగి పంపవలసిన అవసరం లేదు. కాని ఎవరైనా పురుషుడు ఇస్లాం స్వీకరించినను ముస్లిముల వద్దకు మదీనా పోయినచో అతన్ని తిరిగి మక్కా వారి వద్దకు పంపబడును.

మహా గొప్ప న్యాయమూర్తి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా తమ మనోభావాలను త్యాగము చేసి ఈ ఒప్పందమును ఎలా పూర్తి చేసినారో చూడండి.

ఈ ఒప్పందము వ్రాయుచుండగానే ఖురైషీయుల ప్రతినిధి సుహైల్ బిన్ అమర్ కుమారుడు గతములోనే ఇస్లాం స్వీకరించిన అబూజందల్ వచ్చెను. మక్కా వాసులు అతన్ని బంధించి చాలా హింసించుచుండిరి. బేడీలలో బంధించియున్న అతను ఏదో ఒక రకంగా హుదైబియా చేరుకొనెను. దైవికముగా అతని తండ్రి సుహైల్ ఈ నిబంధనను వ్రాయించుచున్నప్పుడే అతడు హుదైబియాకు చేరుకొనెను. అబూజందల్ తీవ్రమైన దుఃఖముతో గట్టిగా ఇట్లనెను.

ఓ ముస్లిములారా! అల్లాహ్ కొరకు నన్ను రక్షించుము. ముస్లిములు ఈ దృశ్యమును చూచి తీవ్ర ఆందోళనకు గురైరి. కాని సుహైల్ కూడ తన మొండితనమును వీడలేదు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. ఈ ఒప్పందము ప్రకారము నేను మొదటి సారి ఈ విషయమును అడుగుచున్నాను. అబూజందల్‌ను నాకు అప్పగించండి. ఇంకా ఒప్పందము పూర్తి కాలేదని వారనిరి. అబూజందల్‌ను మీరు తిరిగి పంపనిచో ఈ ఒప్పందమును అంగీకరించమని సుహైల్ అనెను. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైల్‌కు నచ్చచెప్పుటకు ప్రయత్నించిరి. కాని అతని మొండితనము వలన చాలా దుఃఖకర పదములలో ఇట్లనిరి. "ఓ అబూజందల్! సహనము పాటించుము. అల్లాహ్ సహాయమును యాచించుము. నీ కొరకు, నీ లాంటి ఇతర బలహీన ముస్లిముల కొరకు అల్లాహ్ స్వయముగా ఏదో ఒక పరిష్కారము తప్పక చూపును. కాని మేమిప్పుడు విధి లేని స్థితిలో యున్నాము. ఎందుకనగా మక్కా వాసులతో ఒప్పందము జరుగుచున్నది. ఇప్పుడీ ఒప్పందమునకు విరుద్ధముగా మేమెలాంటి చర్య చేపట్టలేము."

(సీరత్ ఇబ్నె హిషామ్ హాలాత్ సులహ్ హుదైబియా)

ఇది ఎలాంటి ఒప్పందమనగా హజ్రత్ ఉమర్ రజి. లాంటి ధైర్యవంతులు కూడ ఆందోళన చెందుచుండిరి. కాని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సున్నితమైన భావాలను కూడ త్యాగము చేసి ఈ ఒప్పందములోని ఒక్కొక్క నిబంధనను పాటించిరి. దీని ఫలితముగా హుదైబియా ఒప్పందము తరువాత కేవలం మూడు సం॥లలోపే వారు పది వేల పవిత్రులతో సహా విజయవంతముగా మక్కాలో ప్రవేశించు అనుగ్రహము పొందిరి.

గౌ॥ శ్రోతలారా! బైతుల్లాహ్ తాళం చెవి గల ఉస్మాన్ బిన్ తల్హాతో బైతుల్లాహ్ తలుపు తెరవాలని ఒకప్పుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా అతడు నిరాకరించెను. అప్పుడుతనితో వారిట్లనిరి. "ఓ ఉస్మాన్! చూస్తూ వుండు. ఒక రోజు ఈ తాళం చెవి నా వద్దకు వచ్చును. మక్కా జయించిన రోజు వారు ఉస్మాన్ బిన్ తల్హాతో తాళం చెవి తీసుకొని, బైతుల్లాహ్ తలుపు తెరిచి దానిని విగ్రహములతో పవిత్రము చేసిరి.

ఇక ఈ తాళం చెవి బనూ హాశిమ్‌కు అప్పగించాలని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అబ్బాస్ రజి. అనిరి. ఆ మహా గొప్ప న్యాయమూర్తి కొరకు ప్రాణ త్యాగము చేయుదును గాక! వారు ఆ తాళం చెవిని సుదీర్ఘ కాలము నుండి బైతుల్లాహ్ తాళం చెవి యుంచుకున్న ఉస్మాన్ బిన్ తల్హాకు తిరిగిచ్చి ఇక ముందు కూడ ఈ తాళం చెవి నీ దగ్గర, అనంతరం నీ సంతానములో కొనసాగునని అనిరి. ఫలితముగా ఉస్మాన్ బిన్ తల్హా తక్షణమే ఇస్లాంలో చేరెను. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ.

ప్రజల హక్కులను చెల్లించుటలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా జాగ్రత్త పడేవారు. రుణదాతల రుణమును తిరిగిచ్చుటలో చాలా గట్టిగా ఆదేశించేవారు. రుణగ్రహీత రుణము తిరిగి చెల్లించకుండానే చనిపోయినాడని తెలిసినచో అతని జనాజ నమాజ్ చదివించేవారు కాదు.

ఎవరికైనా బాధ కలిగినచో, ఇబ్బంది ఏర్పడినచో అతనితో క్షమాపణ కోరనిదే, ఆ వ్యక్తితో రాజీ పడేవారు కాదు. వారి స్వంత పరిస్థితి ఇట్లుండెను. నసర్ అధ్యాయము అవతరించిన తరువాత (ఇందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త యుండెను) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపన్యాసము చేసిరి. దానిని అనుచరులు విని చాలా రోధించిరి. అనంతరం హుజూర్ సల్లం ఇట్లనిరి. నేను మీరందరితో అల్లాహ్ ప్రమాణము పేరున ఇట్లంటున్నాను. ఎవరైనా ఏదేని హక్కు తీసుకోవలసి యున్నచో ప్రళయ దినము కంటే ముందే ఇక్కడే

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cel: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

తీసుకోగలరు. ఇందుకు అకాశి నామము గల ఒక వృధ్ధుడు లేచి ఇట్లు వేడుకొనెను. నా తల్లిదండ్రులు మీకై త్యాగమగుదురు గాక! ప్రతీకారము తీసుకోవాలని అల్లాహ్ ప్రమాణముతో మీరు పదే పదే చెప్పనిచో నేనెన్నడు ముందుకు వచ్చేవాడిని కాదు. నేను ఫలానా యుద్ధములో మీ వెంట యుంటిని. నా ఒంటె హుజూర్ ఒంటె దగ్గరికి వచ్చెను. హుజూర్ పాదమును చుంబించుటకు నేను వాహనము దిగితిని. హుజూర్ కర్ర తీసుకొని కొట్టగా నా భుజమునకు తగిలినది. హుజూర్ ఉద్ధేశపూర్వకముగా కొట్టిరా లేదా తమ ఒంటెను కొట్టిరో నాకు తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇట్లనిరి. "అల్లాహ్ వైభవ సాక్ష్యముగా! అల్లాహ్ ప్రవక్త ఉద్ధేశ పూర్వకముగా నిన్ను కొట్టలేడు. అనంతరం ఇంట్లోంచి అదే కర్ర తీసుకొని రావాలని బిలాల్ రజి.తో హుజూర్ సల్లం అనిరి.

హజ్రత్ బిలాల్ రజి. వెళ్లి హజ్రత్ ఫాతిమా రజి. దగ్గరి నుండి ఆ కర్ర తీసుకొని వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లం ఆ కర్ర అకాశ రజి.కు ఇచ్చి మాతో ప్రతీకారము తీసుకొమ్మని అనిరి. హుజూర్ సల్లం హజ్రత్ అబూబకర్ రజి., హజ్రత్ ఉమర్ రజి.ను కూర్చోబెట్టగా హజ్రత్ అలి రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లం బదులు నాతో ప్రతీకారము తీర్చుకొమ్మని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. అనంతరం హజ్రత్ హసన్ రజి. హజ్రత్ హుసేన్ రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లంతో బదులు మాతో ప్రతీకారము తీసుకొమ్ము. మాతో ప్రతీకారము తీసుకొనుట రసూలుల్లాహ్ సల్లంతో ప్రతీకారము తీర్చుకొన్నట్లేనని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. నీవు ప్రతీకారము తీసుకొమ్మని అకాశ రజి.తో అనిరి. మీ కర్ర నాకు తగిలినప్పుడు నా శరీరముపై వస్త్రము లేకుండెనని అకాశ వేడుకొనెను. హుజూర్ సల్లం తన శరీరము నుండి వస్త్రము లేపిరి. అందుకు ముస్లిములు పిచ్చిగా రోధించడం మొదలు పెట్టిరి. అకాశ మా యజమానిని కర్రతో కొట్టునా అని మనసులో అనుకుంటుండిరి. అకాశ హుజూర్ శరీరమును చూచి, వేగంగా ముందుకు వెళ్లి వారి శరీరమును ముద్దాడం మొదలు పెట్టి "నా తల్లి దండ్రులు మీకై త్యాగమగుదురు గాక! మీతో ప్రతీకాము తీసుకొను గురించి ఎవరి హృదయము ఆలోచించవచ్చున"ని అనెను. నీవు ప్రతీకారము తీసుకో లేదా నీవు క్షమించవలయునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. "ఓ రసూలుల్లాహ్ అల్లాహ్ కూడ నన్ను ప్రళయ దినమున క్షమించుననే ఆశతో నేను క్షమించినాన"ని అకాశ అనెను. "స్వర్గములో నా సహచరున్ని చూడదలచిన వారు ఈ వృద్ధున్ని చూడవలెనని" నబీ కరీం సల్లం అనిరి. అనంతరం ముస్లిములు అకాశ నుదుటిని చుంబించడం మొదలు పెట్టిరి. నీవు చాలా గొప్ప స్థాయికి చేరినావని అతనికి శుభాకాంక్షలు చెప్పసాగిరి.

(మజ్మవుజవాయిద్ సంపుటి 9 పుట 289, దారుల్ కితాబుల్ అరబి బేరూత్).

సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"న్యాయమును స్థాపించవలసిన చాలా పెద్ద బాధ్యత ఈ కాలములో అహ్మదీయులైన మనపై గలదు. ఎందుకనగా ఈ కాలపు ఇమామ్‌ను నమ్మినామని మనము ప్రకటించుచున్నాము. అతని బైఅత్‌లో చేరినాము. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇమామ్‌ను న్యాయమూర్తి, నిర్ణేతగా అభివర్ణించిరి. ఆ ఇమామ్ ఈ విశిష్టతలు కలిగియుండడమే కాక వారిని విశ్వసించేవారు న్యాయ గొప్ప ప్రమాణమునకు చేరుదురుని ఆశించబడును.

మరియమ్మ కుమారుడు నిర్ణేత, న్యాయవాదిగా తప్పక అవతరించునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. తెలిపిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 494 బేరూత్)

మరో కథనము ఇట్లు గలదు. హజ్రత్ నబీ కరీం సల్లం గురించి హజ్రత్ అలీ రజి. ఇట్లు తెలిపిరి. వారు సల్లం ఇట్లనిరి. ప్రపంచ జీవితములో ఒక్క రోజు మిగిలి యున్నను అల్లాహ్ తఆలా తప్పక నా వంశములోని ఒక వ్యక్తిని తప్పక పంపును. అతడు ప్రపంచము క్రూరము, హింసతో నిండినట్లే దానిని న్యాయముతో పూరించును.

(అబూ దావూద్ కితాబుల్ ఫితన్ అవ్వల్ కితాబుల్ మహ్దీ)

అనగా ఇమామ్ మహ్దీ రావడం అనివార్యమే. ప్రళయ దినము కంటే ముందు అతను రావలసియున్నది. ప్రళయ దినమునకు ఒక్క రోజు మిగిలియున్నను అతడు ప్రభవించును. మనమెంతో అదృష్టవంతులము. ఇమామ్ మహ్దీని చూచినాము, గుర్తించినాము, అతని జమాఅత్‌లో చేరినాము, ఆఁహజ్రత్ సల్లం ఈ భవిష్యవాణి పూర్తి అగుచుండగా చూచినాము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇప్పుడు మసీహ్ మౌవూద్ కాలము ప్రారంభమైనది. గతములో భూమి క్రూరము, అక్రమ రక్తపాతముతో నిండినట్లే ఇప్పుడు న్యాయము, శాంతి, సంధితో నిండుటకు అల్లాహ్ తఆలా తప్పక ఆకాశము నుండి తగిన కారణములను ఏర్పాటు చేయును. దీనితో భాగము పొందు ధనికులు, రాజులకు శుభాకాంక్షలు."

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్- రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 19)

అల్లాహ్ తఆలా దుఆ చేయునదేనగా మన వీర ఇమామ్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గొప్ప ప్రయత్నములలో శుభము కలిగించుగాక! త్వరగా ప్రపంచములో న్యాయము ఏర్పాటగుగాక! అశాంతి అంతమగుగాక! ఈ ప్రపంచము ప్రవక్త అభిమాని అనగా ఈ కాలపు ఇమామ్‌ను నిర్ణేత, న్యాయమూర్తిగా స్వీకరించి, వారి ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ నీడన ఆశయము పొందినప్పడే ఇది సాధ్యమగును.

وآخردعوناان الحمدللہ رب العلمین

## ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660

Love for All Hatred for None



మస్రూర్ హొటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

# ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర

## (శత్రువులతో వారి సత్‌ప్రవర్తన ప్రత్యేకంగా ప్రవక్త అవమానితులతో)

ఉపన్యాసకులు: మౌలానా ముహమ్మద్ హమీద్ కౌసర్ గారు

وَإِنَّكَ لَعَلٰى خُلُقٍ عَظِيمٍ

(అల్ ఖలమ్:5) నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావముపై నున్న వాడవు.

وَمَآ أَرْسَلْنٰكَ إِلَّا رَحْمَةً لِّلْعٰلَمِينَ

(అల్ అన్బియా : 108) మేము నిన్ను యావత్ జగత్తునకు దయాసాగరునిగా పంపితిమి.

وَاللّٰهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ

(అల్ మాయిదహ్: 68) అల్లాహ్ నిన్ను మనుజుల నుండి కాపాడును.

ہم ہوئے خیرِ اُمم تجھ سے ہی اے خیرِ رُسل    تیرے بڑھنے سے قدم آگے بڑھایا ہم نے

మేము నీ వల్లనే ఉత్తమ సమాజమైనాము. నీవు ముందుకెళ్ళడంతో మేము ముందడుగు వేసినాము.

శ్రీ॥ సభాధ్యక్షులు! గౌ॥ శ్రోతాలారా! నా ఉపన్యాస శీర్షిక "ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (శత్రువులతో వారి సత్‌ప్రవర్తన ప్రత్యేకంగా ప్రవక్త అవమానితులతో)".

నేటి యుగంలో ఇస్లాం వ్యతిరేకుల తరపున ఇస్లాంను అపనిందకు గురిచేయుటకు సాధారణ ప్రజల హృదయములలో దాని పట్ల ద్వేషము పుట్టించుటకు ఉపయోగించబడుచున్న కుట్రలలో ఒకటి ఇస్లాం శత్రువులు ఇస్లాం స్థాపకులైన సయ్యిద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఏదేని పుస్తకము ముద్రించుచున్నారు. అశాంతిని కలిగించు చిత్రములు, చత్రపటములు ప్రచురించుచున్నారు. దీనిపై కొందరు అవివేకులైన, విద్యారహితులైన ముస్లిములు ప్రతిస్పందనగా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహింతురు. పుస్తక రచయిత, కార్టూన్, చిత్ర పటమును ముద్రించువారిని దూషింతురు, ద్వేషింతురు. కొందరు కఠినత్వములో హద్దులు దాటి కార్టూన్ ముద్రించువారిని హతమార్చుదురు. కొన్ని ముస్లిం ప్రభుత్వములలో "ప్రవక్త అవమానము"నకు హత్యను శిక్షగా నిర్ణయించిరి. ఈ హత్యతో ఇస్లాం వ్యతిరేకులకు ఇస్లాంను అపనిందకు గురిచేయుటకు మరో సాకు లభించును. ఇలా ఇస్లాంను వారు తీవ్ర అపనిందకు గురిచేయుదురు. ఇస్లాం, ఇస్లాం స్థాపికులకు వ్యతిరేకంగా ద్వేషము కలిగించుటకు ఎలాంటి అవకాశమును వీడరు.

ఇటువంటి సంఘటనలు గతములో కూడ సంభవించినవి. కాని అప్పుడు వాటి వ్యాప్తి చాలా పరిమితమై యుండెను. కాని నేడు ప్రచార సాధనాలు ఇటువంటి సంఘటనలను ఎంత వ్యాపింపజేయుననగా సాధరణ ప్రజలు ఇస్లాంను ఒక క్రూర ధర్మముగా భావింతురు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అవహేళనకు గురిచేసినవారు ప్రతి కాలములో యున్నరను విషయము అందరికి తెలిసినదే. తుదకు సయ్యిద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలంలో కూడ యుండిరి. కాని గమనించదగ్గ, అర్థము చేసుకోవలసిన విషయమేమగనా ఇటువంటి ప్రవక్త అవమానితులతో స్వయముగా సయ్యిద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం స్వంత వ్యవహారము ఎట్లుండెను. ఇటువంటి సున్నితమైన, మనోభావాల సమస్యలో ముస్లిములు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమునే పాటించవలెను. ఎందుకనగా ఇందులోనే ఇస్లాం బోధనల, ప్రవర్తనల విజయము గలదు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనుద్దేశించి ఇట్లనెను.

وَإِنَّكَ لَعَلٰى خُلُقٍ عَظِيمٍ

(అల్ ఖలమ్:5) నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావముపై నున్న వాడవు.

وَمَآ أَرْسَلْنٰكَ إِلَّا رَحْمَةً لِّلْعٰلَمِينَ


(అల్ అన్బియా : 108) మేము నిన్ను యావత్ జగత్తునకు దయాసాగరునిగా పంపితిమి.

وَاللّٰهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ

(అల్ మాయిదహ్: 68) అల్లాహ్ నిన్ను మనుజుల నుండి కాపాడును.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మహా గొప్ప స్వభావముపై నున్నారని మొదటి సూక్తిలో తెలుపబడెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సున్నితమైన సందర్భమున గొప్ప ప్రవర్తనలను బహిర్గతపరచినట్లు వారి పవిత్ర జీవితము సాక్షిగా యున్నది. పరిస్థితుల ప్రతి సమయమున స్వపక్షం, ప్రతి పక్షం వారు వారి గొప్ప ప్రవర్తనలనే చూచినారు. కొన్ని ఉదాహరణలను ప్రస్తావింతును.

1. విశ్వాసుల తల్లి హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి. సయ్యిద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు కొందరు యూదులు వచ్చిరి. వారు "అస్సలాము అలైకుమ్" అనే బదులు "అస్సాము అలైక యా అబల్‌ఖాసిమి" అనగా (నవూజుబిల్లాహ్) నీపై శాపము పడుగాక! అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానముగా కేవలం "అలైకుమ్" అనిరి. (అనగా మీరు నాతో అన్నదే మీ పై పడుగాక!) హజ్రత్ ఆయిషా (రజి) ఆ యూదులనుద్దేశించి "అలైకుముస్సాముజ్జామ్ము" అనగా మీపైనే శాపము పడుగాక! మీరే అవమానపడుదురు గాక! అనిరి. ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషానుద్దేశించి ఇట్లనిరి. "యా ఆయిషా లా తకూని ఫాహిషతు" అనగా నీవు కఠినముగా సంభాషించకుము. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. హుజూర్! యూదులు ఏమన్నారో మీరు వినలేదా! అవును విన్నాను, కాని నేనమన్నానో నీవు వినలేదా? "ఖుల్‌తు అలైకుమ్" మీరన్నదే మీపై పడుగాక! అని నేనన్నానని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం






హ॥జ్రత్ ఆయిషాతో ఇట్లనిరి. "యా ఆయిషత ! ఇన్నల్లాహ యుహిబ్బుర్రిఫ్ఖ ఫిల్ అమ్రి కుల్లిహి" అనగా ఓ ఆయిషా! నిశ్చయముగా అల్లాహ్ తఆలా ప్రతి విషయంలో మెత్తదనమును ఇష్టపడును. *(సహీ ముస్లిం-కితాబుస్సలాం)*

హ॥జ్రత్ ముస్లిహ్ (రజి) ఈ హదీసు గురించి ఇట్లనిరి. "రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అవమానకర, మూర్ఖత్వ మాటలను వినియోగించే అలవాటు యూదులకుండేదని దీనితో తెలియును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము, అగౌరవమే వారి ఉద్దేశముండెను."

*(తఫ్సీరె కబీర్ సంపుటి 2 పుట 90)*

గౌ॥ శ్రో॥ ఇస్లాం వ్యతిరేకులు ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారి పవిత్ర కాలములో అవమానించేవారని ఈ హదీసు ద్వారా తెలియును. కాని వారు ప్రతి సందర్భమున గొప్ప ప్రవర్తన చూపిరి. మదీనాలో వారు అధికారులై యుండిరి. వారు కోరినచో ఇలా అవమానపరచేవారిని హత్య చేయించేవారు. లేదా మరో శిక్ష విధించేవారు. కాని వారలా చేయలేదు. అల్లాహ్ తఆలా దూషించేవారిని ఇష్టపడదని హ॥జ్రత్ ఉమ్ముల్ ముమినీన్ (రజి) ద్వారా ప్రపంచము యున్నంత వరకు ముస్లిములకు బోధించెను. కనుక ఒక ముస్లిం దూషించకూడదు. దూషణ అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదు.

గౌ॥ శ్రో॥ మదీనాలో ప్రవక్త పట్ల అందరికంటే పెద్ద అవమానితుడు అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ దాంబికుల నాయకుడు యుండును. ఇతడు మదీనాలోని ఖజ్‌రజ్ తెగకు చెందిన వ్యక్తి. ఇతడు బాహ్యముగా ముస్లిం అయినను అంతర్గతంగా ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బద్ధ శత్రువుగా యుండెను. ముస్లిములను పరస్పరము జగడమాడించుట, వారికి నష్టము కలిగించుటలో ఎలాంటి అవకాశమును వృధా చేయకపోయేది. రహస్యముగా కుట్రలు పన్నుట ఇతని అలవాటు. ముస్తలఖ్ యుద్ధము సమయమున సయ్యద్నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇతనే لَئِنْ رَّجَعْنَا إِلَى الْمَدِينَةِ لَيُخْرِجَنَّ الْأَعَزُّ مِنْهَا الْأَذَلَّ (అల్ మునాఫిఖూన్:9) ఇట్లు ప్రకటించెను. అనగా మదీనా తిరిగి చేరుకున్న తరువాత అత్యంత గౌరవనీయ వ్యక్తి అత్యంత హీనమైన వ్యక్తిని తీసివేయును. గౌరవనీయ వ్యక్తి అని తన గురించి అనెను. (అల్‌ఇయాజ్ బిల్లాహ్) హీనమైన వ్యక్తి అనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం.

ఇతని వ్యతిరేక చర్యలతో ఇస్లాం చరిత్ర నిండియున్నది. వీటిని పరిమిత సమయంలో ప్రస్తావించలేము. ఉదాహరణగా కొన్నిటిని ప్రస్తావించుచున్నాను. షవ్వాల్ హిజ్రి 3 (మార్చి క్రీ॥శ॥ 624) లో మక్కా అవిశ్వాసులు బదర్ పరాజయ ప్రతీకారము తీసుకొనుటకు అబూసుఫ్యాన్ నేతృత్వములో మూడు వేల సైనికుల సైన్యమును తీసుకొని మదీనాపై దాడి చేయుటకు ముందుకు వచ్చుచుండెను. ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాయకత్వములో ఒక వెయ్యి మందితో కూడిన ముస్లిం సైన్యము మదీనాపై జరుగుచున్న దాడిని నిలువరించుటకు ఉహద్ మైదానము వైపు బయలు దేరిరి. ఇటువంటి ప్రమాదకర, సున్నితమైన సమయంలో అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ ద్రోహము చేసి, తన మూడు వందల మిత్రులతో తిరిగి మదీనా వెళ్లిపోయెను.

గౌ॥శ్రో॥ ప్రపంచములోని ప్రతి దేశము, జాతిలో ద్రోహమునకు మరణ శిక్ష గలదు. కాని ఈ ద్రోహి, ప్రవక్త అవమానితునికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక అధికారి వలె మరణ శిక్ష విధించలేదు. అతన్ని అతని స్థితిపై వదిలివేసెను. మీరు విన్నట్లు "ముస్తలఖ్ యుద్ధ సమయమున మదీనా చేరుకున్న తరువాత అత్యంత గౌరవనీయ వ్యక్తి అత్యంత హీనున్ని లేదా సంఘమును మదీనా నుండి తీసివేయునని అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ ప్రకటించెను."

అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ కుమారుని పేరు హబ్బాబ్. కాని ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పేరు మార్చి అబ్దుల్లాహ్ పెట్టిరి. అతడు విధేయుడైన అనుచరుడు. ఈ విషయము అతనికి తెలిసినప్పుడు భయపడుచు ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఇట్లనెను. ఓ దైవ ప్రవక్త! నా తండ్రి అవమానితుల వలన అతన్ని హతమార్చుటకు మీరు ఆదేశించిరని నేను విన్నాను. మీ నిర్ణయము ఇదే అయినచో ఇప్పుడే నన్ను ఆజ్ఞాపించండి! నేను నా తండ్రి తల నరికి మీ పాదల వద్ద వేయుదును. కాని మీరు మరొకరికి ఈ ఆదేశము ఇవ్వకండి! తద్వారా మూర్ఖత్వ విషయము మరల నా శరీరములో ఉప్పొంగి నా తండ్రి హంతకునికి ఏదేని నష్టము కలిగింతును. దైవ ప్రీతిని కోరుకున్నను నేను నరకములో పడిపోవుదును.

ఈ సందర్భమున దాంబికుల నాయకుడు, ప్రవక్త అవమానితుని కుమారునికి సయ్యద్నా హ॥జ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సమాధానము స్వర్ణాక్షరాలతో వ్రాయదగినది. వారు అతన్ని తృప్తిపరచి, ఇట్లనిరి. అతన్ని హతమార్చే ఉద్దేశము మాకు లేనే లేదు. మేము మృదువు, ఉపకారముగా నీ తండ్రితో వ్యవహరింతుము. కాని అల్లాహ్ తఆలా స్వయముగా అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ అమర్యాదకు శిక్ష అతని కుమారుని ద్వారా ఇచ్చెను. అదెట్లనగా ఇస్లామీయ సైన్యము మదీనా వైపు తిరిగి వచ్చుచుండగా అబ్దుల్లాహ్ తన తండ్రిని దారిలో అడ్డుకొని ఇట్లనెను. దైవ సాక్ష్యముగా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత గొప్పవారు నీవు అత్యంత హీనుడనని అంగీకరించనంత వరకు నేను నిన్ను మదీనాలో ప్రవేశించనివ్వను. తుదకు అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ సయ్యద్నా హ॥జ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం అత్యంత గౌరవనీయులు నేను అత్యంత హీనున్ని అని అంగీకరించెను. ప్రవక్త అవమానితునికి అల్లాహ్ తఆలా స్వయముగా అతని కుమారుని ద్వారా శిక్ష ఇప్పించెనని ఈ సంఘటనతో స్పష్టమైనది.

అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ అంతిమ వ్యాధిలో యున్నప్పుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం అతన్ని పరామర్శించుటకు పోయిరి. మీరు ధరించిన మీ చొక్కా నాకు అందించండి! ఇందులోనే నన్ను సమాధి చేయండి! నా అంత్యక్రియ ప్రార్థన చదివించండి! నా కొరకు క్షమాపణ ప్రార్థన చేయండి! అని ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ వేడుకొనెను. జీ ఖాద హిజ్రి 9వ సం॥లో (క్రీ॥శ॥ 631)లో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ మృతి చెందెను. రసూలె కరీం సల్లం అతని అంత్యక్రియ ప్రార్థన చదివించుటకు వెళ్లినప్పుడు హ॥జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు నిలువరించి అతని అమర్యాదలన్నిటిని గుర్తు చేసి దాంబికుల నాయకుడైన వ్యక్తి అంత్యక్రియ ప్రార్థన చదివింతురా! ఇటువంటి వ్యక్తుల కొరకు క్షమాపణ ప్రార్థన చేయకూడదని అల్లాహ్ తఆలా నివారించలేదా అని అనలేదా? అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వుతో ఇట్లనిరి. అల్లాహ్ తఆలా اسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ అనగా క్షమాపణ కోరినా కోరకున్నా సమానమే. (అత్తౌబా:80) అని నాకు అధికారమిచ్చినాడు. నీవు 70 సార్ల కంటే ఎక్కువ క్షమాపణ కోరినను నేనెన్నడు క్షమించను. రసూలె కరీం సల్లల్లాహు ఇంకను ఇట్లనిరి. 70 సార్ల కంటే ఎక్కువ క్షమాపణ కోరినచో అతను క్షమించబడునని నాకు తెలిసినచో నేను అలా చేసేవాడిని. హ॥జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు దయాసాగరుని కరుణామయ స్ఫూర్తిని తట్టుకోలేక వెనక్కి జరిగిరి. జనాజా తరువాత అతన్ని సమాధిలో దించిరి. అతన్ని తిరిగి పైకి తేవాలని వారు ఆదేశించిరి. తీసిన తరువాత అతని తలను తన ఒడిలో పెట్టుకొని తన ఉమ్మును అతని నోట్లో వేసిన తరువాత అతన్ని సమాధిలో దించాలని ఆదేశించిరి. సమాధి చేసిన తరువాత తిరిగి రాగా అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. وَلَا تُصَلِّ عَلَىٰ أَحَدٍ مِّنْهُم مَّاتَ أَبَدًا وَلَا تَقُمْ عَلَىٰ قَبْرِهِ (అత్తౌబా:84)

గౌ॥ శ్రో॥ అల్లాహ్ తఆలా కోరినచో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్

జనాజా చదివించక ముందే పైన సూచించిన సూక్తిని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసి, జనాజా ప్రార్థన చదవకుండా నివారించేవాడు. కాని అలా చేయలేదు. కాని ఇందులో ఒక వివేకము యుండెను. ఓ ప్రపంచ వాసులారా! చూడుము! నేను ఎవరిని రహ్మతుల్లిల్ ఆలమీన్ చేసినానో అతన్ని గొప్ప ప్రవర్తనలతో ప్రత్యేకించినాను. అతని కరుణ, గొప్ప ప్రవర్తనలను అంచనా వేయుము. అత్యంత అవమాన పరచు వ్యక్తి కూడ అతని కరుణతో భాగము పొందెనని అల్లాహ్ తఆలా స్వపక్షము, ఇతరులకు చెప్పదలచెను. అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ జనాజా చదవకముందే ఈ ఆదేశము అందియుండినచో సయ్యద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కరుణ గొప్ప ప్రవర్తనల మహా కాంతి ప్రపంచమునకు తెలిసేది కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"సందేశహరుల అన్ని రకాల ప్రవర్తనలు ప్రత్యక్షమై నిరూపితము కావలెనని అల్లాహ్ తఆలా సంకల్పించును. ఈ సంకల్పమునే పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా వారి కాంతివంతమైన జీవితమును రెండు భాగాలలో విభజించును. ఒక భాగము ఇబ్బందులు, ఆపదలలో గడిచిపోవును. అన్ని రకాలుగా బాధకు గురిచేయబడుదురు. ఇబ్బంది పెట్టబడుదురు. తద్వారా కఠిన ఆపదలు రానిదే అసలే బహిర్గతము కాని, నిరూపితము గొప్ప ప్రవర్తనలు ప్రత్యక్షమగును.

*(బరాహీనె అహ్మదియ్య - రూహానీ ఖజాయిన్ సంపుటి 1 పుట 277-292)*

గౌ॥ శ్రో॥ ఒక అంచనా ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పవిత్ర ఖుర్ఆన్ 24 రమజాన్ (క్రీ॥శ॥ 20 ఆగస్టు 610) తేదీన అవతరించెను. మక్కా నివాసుల దౌర్జన్యములతో విసిగి వేసారి 28 సిఫర్ హిజ్రి 1 (క్రీ॥శ॥ 622) తేదీన మక్కా నుండి మదీనా ప్రస్థానము (వలస) చేసిరి. సుమారు 12, 13 సం॥లు మక్కా అవిశ్వాసుల అవమానములను, దౌర్జన్యములను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సహనము, ఓర్పుతో భరించిరి. అతి హీనమైన, అసభ్యకరమైన పదములు వారితో అనబడెను. إِنَّكَ لَمَجْنُونٌ (అల్‌హిజ్ర్:7) అనగా నిశ్చయముగా నీవు పిచ్చివాడవు. మరొకరు ఇట్లనెను. وَقَالَ الْكَافِرُونَ هَٰذَا سَاحِرٌ كَذَّابٌ (స్వాద్: 5) అనగా ఇతడు గొప్ప అబద్దమాడు మాంత్రికుడని అవిశ్వాసులు అనిరి. ఇంకొకరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అధముడని అనగా మరొకరు సంతానరహితుడని అనిరి. వారు అతి బధాకరమైన మాటలను విని మౌనముగా యుండేవారు. సహనము పాటించేవారు. మక్కా అవిశ్వాసుల అమర్యాద వ్యవహారమును తెలుసుకొనుటకు అనేక సంఘటనల నుండి కేవలం రెండు సంఘటనల ప్రస్తావన అనివార్యము. ఇస్లాం చరిత్ర, జీవిత కథల పుస్తకములలో ఇట్లు ప్రస్తావన గలదు. ఒక రోజు మక్కాలో సయ్యద్నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా సమీపములో సఫా పర్వతముపై కూర్చొని యుండిరి. అప్పుడు అక్కడి నుండి అబూజహల్ వెళు చుండెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అతడు అకారణంగా దూషించడం మొదలు పెట్టెను. అతడు దూషించుచుండెను. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా వినుచుండిరి. ఎలాంటి ప్రతిస్పందనను వ్యక్తపరచలేదు.

హజ్రత్ హంజ గారి ఒక బానిస ఇదంతా చూచుచుండెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బాధ, మౌనముతో ఆమె ఎంతో ప్రభావితమయ్యెను. హజ్రత్ హంజ రజియల్లాహు అన్హు అరణ్య వేట నుండి తిరిగి రాగానే ఆ బానిస హజ్రత్ హంజతో ఇట్లనెను. మీ అన్న కుమారున్ని అబూజహల్ చాలా దూషించినాడు. కాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురుగా పూర్తి మౌనము పాటించిరి. హజ్రత్ హంజ ముస్లిం కాకుండిరి. కాని చాలా మంచి స్వభావము గలవారై యుండిరి. హజ్రత్ హంజ ఈ సంఘటన వినగానే అప్పుడే నేరుగా ఖానా కాబా వైపు వెళ్లిరి. అక్కడ అబూజహల్ కూర్చొని యుండెను. వారు అతని తలపై బాణముతో కొట్టిరి. అబూజహల్‌నుద్దేశించి ఇట్లనిరి. నేనిప్పుడే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును స్వీకరించుచున్నాను. ఉదయం నీవు అతన్ని అకారణముగా ఎందుకు దూషించినావు. ఎందుకనగా అతడు తిరిగి సమాధానము ఇవ్వనందుకేనా ? వీరుడవైనచో ఇప్పుడు నా దెబ్బకు సమాధానమివ్వుము. అబూజహల్ జగడము మొదలైనచో దీని పరిణామం భయంకరముగా వెలువడుననే ఆలోచనతో చాకచక్యముగా వ్యవహరించుచు వారితో ఇట్లనెను. నేను క్రూరముగా వ్యవహరించినాను. ఇతని అన్న కుమారున్ని దూషించినాను. ఇక ఈ విషయమును ఇక్కడితో వదిలివేయండి!

*(సీరత్ ఇబ్నె హిషామ్: సంపుటి 1 పుట 311)*

గౌ॥ శ్రో॥ గ్రహించినచో ఈ సంఘటనలో నేటి కాలములో ముస్లిముల కొరకు ఒక పెద్ద ఉపదేశము గలదు. ఇస్లాం బద్ధ శత్రువు దూషించుచుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనము పాటించిరి. వారి బాధాకరమైన మౌనము ఫలితమిచ్చెను. ఈ బాధాకరమైన మౌనము హజ్రత్ హంజ రజియల్లాహు అన్హుకు తెలియగా వారు ఇస్లాంలో చేరిరి.

గౌ॥ శ్రో॥ నేటి యుగంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే ఆదర్శమును పాటించవలసిన అవసరమున్నది. ఏదేని దేశములో లేదా ఏదేని ప్రాంతములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అభ్యంతరకర వ్యాసము లేదా చిత్రపటము ముద్రించినచో ముస్లిములు రసూలె కరీం సల్లం పవిత్ర ఆదర్శము ప్రకారము మౌనము పాటించుము. దీనికి సమాధానముగా అధికాధికముగా వ్యాసములను వ్రాసి, సమావేశములను నిర్వహించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన కోణములను వ్యక్తపరచవలెను. తద్వారా నిష్పక్షపాత వ్యక్తులు ప్రభావితమగుదురు. అవమానితులకు వ్యతిరేకంగా పిలుపునిచ్చుచు నిరసన తెలుపుదురు. ఇదే పద్ధతిని అహ్మదియ్య జమాఅత్ అవలంభించుచున్నది. ఇందుకు అనుకూల ఫలితములు వెలువడుచున్నవి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మా ప్రతిస్పందన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, ఆదర్శము స్పష్టముగా ముందుకొచ్చేటట్లు సదా ఇట్లు యుండును, ఇట్లే యుండవలెను. పవిత్ర ఖుర్ఆన్ బోధన స్పష్టముగా ముందుకు రావలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వముపై అపవిత్ర దాడులను చూచి విధ్వంస కార్యక్రమాలు చేసే బదులు మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు అతనితో సహాయము యాచించువారము కావలెను."

*(ఖుత్బా జుమా 10 ఫిబ్రవరి 2006)*

గౌ॥ శ్రో॥ ఒక అనుచరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. ఒక రోజు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాబా సమీపములో నిలబడి నమాజ్ చదువుచుండిరి. ఖురైష్ అవిశ్వాసుల ఒక సమూహము దగ్గరలోనే సమావేశము నిర్వహించుకొని కూర్చొని యుండిరి. వారిలో ఒకడిట్లనెను. ఒంటె మలినము, పేడతో కూడిన పేగులను ముహమ్మద్ సల్లం రెండు భుజములపై అతడు సాష్టాంగములో యుండగా పెట్టుము. ఒక క్రూరుడైన అవిశ్వాసుడు వెళ్లి, పేగులను తీసుకొచ్చి వారి భుజములపై పెట్టెను. మన యజమాని సాష్టాంగములోనే యుండిపోయిరి. మక్కా అవిశ్వాసులు హాస్యించడం మొదలు పెట్టిరి. హాస్యము వలన వారు ఒకరు మరొకరిపై పడుచుండిరి. ఈ దృశ్యమును చూచి ఎవరో ఒకరు వెళ్లి హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హునకు తెలిపిరి. వారు పరుగెత్తుకుంటూ వచ్చిరి. ఆ పేగులను వారి భుజముపై నుండి తొలగించిరి. రసూలె కరీం సల్లం

నమాజ్ ముగించుకొని ఇట్లనిరి. اَللّٰهُمَّ عَلَيْكَ بِقُرَيْشٍ اَللّٰهُمَّ عَلَيْكَ بِقُرَيْشٍ

ఓ అల్లాహ్! నీవే ఖురైష్‌నకు గుణపాఠము చెప్పుము, నీవే ఖురైష్‌నకు గుణపాఠము చెప్పుము. అనంతరం పేరు పేరున ఇట్లనిరి. ఓ అల్లాహ్! ఉమర్ బిన్ హష్షామ్, అత్బ బిన్ రబీ, షైబ బిన్ రబీ, వలీద్ బిన్ అత్బ, అమీర్ బిన్ హలఫ్, అఖ్బ బిన్ అబీ ముయీత్, అమ్మారహ్ బిన్ వలీద్‌నకు గుణపాఠము నేర్పుము. హజ్రత్ అబ్దుల్లాహ్ ఇట్లు తెలిపిరి. అల్లాహ్ సాక్ష్యము! బదర్ మైదానములో వీరందరిని హతమగుచుండగా చూచితిని. అనంతరం బదర్ మైదానములో ఒక బొంద త్రవ్వి ఈడ్చుకెళ్లి పడవేయడం జరిగినది. బావివారు శాపగ్రహీతులని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి.

*(సహీ బుఖారి కితాబుస్సలాత్ బాబుల్ మర్అతి తత్రిహు అనిల్ ముసల్లా)*

గౌ॥శ్రో॥ అల్లాహ్ తఆలా తన ప్రియుని కొరకు అందరికంటే ఎక్కువ ప్రకోపము కలిగియుండెను, యున్నాడు. ప్రవక్త అవమానితున్ని ఎప్పుడు, ఎలా అంతము చేయాలో అతనికి బాగా తెలుసు. అల్లాహ్ కార్యమును ముస్లిములు అల్లాహ్‌కే అప్పగించవలెను. తమ చేతులలోకి తీసుకోకూడదు. తమ చేతులలో తీసుకున్నచో దీని దుష్పరిణామాలు నేటి యుగంలో వెలువడునట్లే వెలువడును.

గౌ॥శ్రో॥ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించి పది సం॥లు గడిచిన తరువాత మక్కా వాసుల వ్యతిరేకత, అవమానములు రోజు రోజుకు పెరుగుచున్నందున ఇస్లాం ప్రచారము కొరకు తాయిఫ్ వెళ్లాలని వారు సల్లం నిర్ణయించిరి. ఈ ప్రాంతము మక్కా నుండి దక్షిణ ఉత్తరము వైపు 40 మైళ్ల దూరాన యున్నది. మే లేదా జూన్ 619లో వారక్కడికి వెళ్లిరి. 10 రోజులు విడిది చేసిరి. తాయిఫ్ నివాసులు కూడ ఘోర అవమానకరంగా వ్యవహరించిరి. అక్కడి నాయకుడు అబ్ద్ యాలీల్ (ఇబ్నె అబ్ద్ యాలీల్) నగర దుర్మార్గులను వారిని తరిమెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరము నుండి బయలు దేరిన తరువాత ఆ దుర్మార్గులు వారిపై రాళ్ల వర్షం కురిపించిరి. తద్వారా వారి శరీరము మొత్తం కర్తసిక్తమయ్యెను. 3 మైళ్ల వరకు ఆ దుర్మార్గులు వారి వెంట వచ్చుచు దూషించుచు రాళ్లను విసురుచు వచ్చిరి.

ఒక సారి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్ముల్ ముమినీన్ రజియల్లాహు అన్హాతో ఇట్లనిరి. "ఆయిషా నీ జాతి తరపున నేను పెద్ద పెద్ద కఠిన ఘడియలను చూడవలసి వచ్చెను. అనంతరం తాయిఫ్ ప్రయాణ స్థితిగతులను వినిపించిరి. ఈ ప్రయాణము నుండి తిరిగి వచ్చుచుండగా నా వద్దకు పర్వతముల దేవదూత వచ్చి ఇట్లనెను. يَا مُحَمَّدُ.....إِنْ شِئْتَ أَنْ أُطْبِقَ عَلَيْهِمُ الْأَخْشَبَيْنِ

*(బుఖారి కితాబ్ బదవుల్ ఖల్కి బాబ్ ఇజా ఖాల అహదుకుమ్ ఆమీన్)*

ఓ ముహమ్మద్! నీవు కోరినచో నేను ఈ అఖ్షబీన్ పర్వతముతో వీరిని నలిపివేయుదును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ ప్రజలకు శిక్ష ఇప్పించదలచినచో లేదా నాశనము చేయదలచినచో అవును వీరి అవమానములు క్షమార్హం కానందున వీరిని నలిపి వేయుమని వెంటనే అనేవారు.

కాని బాధాకరమైన స్థితిలో కూడ దయాసాగరులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పర్వతముల దేవదూతకు ఇట్లు సమాధానమిచ్చెను.

بَلْ أَرْجُو أَنْ يُخْرِجَ اللّٰهُ مِنْ أَصْلَابِهِمْ مَنْ يَعْبُدُ اللّٰهَ وَحْدَهُ لَا يُشْرِكُ بِهِ شَيْئًا

అనగా ఈ అవమానములు చేసినను వీరిని హతమార్చకూడదు. ఏకైక అల్లాహ్‌ను ఆరాధించు, ఎవరిని అతని వెంట జతచేయని వారిని వీరి సంతానములో అల్లాహ్ పుట్టించునని నేను ఆశించుచున్నాను.

హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానము చేసి ఏడు సం॥లు గడుచుచుండెను. జమాదివుస్సాని హి॥ (క్రీ॥శ॥ అక్టోబర్ 628)లో నజద్ ప్రాంతములో ఘత్ఫాన్, బనూ సాలబ తెగవారు ముస్లిములపై దాడికి సన్నాహాలు చేయుచున్నారని వారికి సమాచారం అందినది. ఈ సంభవించే దాడిని నివారించుటకు కొన్ని వందల అనుచరులతో కలిసి నజద్ వైపు బయలు దేరిరి. ఘత్ఫాన్ తెగవారు భయపడి పారిపోయిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా తిరిగి వచ్చుచుండగా మార్గమధ్యలో ఒక నీడ గల వృక్షము క్రింద విశ్రాంతి పొందుటకు వారు విడిది చేసిరి, ఖడ్గమును వృక్షమునకు వేలాడదీసిరి. అనుచరులు కూడ వివిధ వృక్షముల క్రింద విశ్రాంతి తీసుకొనసాగిరి. ఇంతలోనే ఒక శత్రువు వచ్చి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గము పట్టుకొని వారిని నిద్ర లేపి "మన్ మఅక మిన్నీ" నాతో నిన్నెవరు రక్షించునని అడిగెను. "అల్లాహ్" అని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి. ఇది వినగానే ఖడ్గము అతని చేతి నుండి పడిపోయెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గము చేతపట్టుకొని ఆ అమర్యాద శత్రువును ఇప్పుడు నాతో నిన్నెవరు రక్షించునని అడిగిరి. అతడు భయపడి మీరే నన్ను కరుణించగలరని అనెను. అల్లాహ్ తఆలా తప్ప మరెవ్వరు ఆరాధనకు అర్హులు లేరని, నేను అల్లాహ్ తఆలా ప్రవక్తనని నీవు సాక్ష్యమిచ్చుచున్నావా అని అడిగిరి. ఆ అమర్యాద శత్రువు ఇట్లు సమాధానమిచ్చెను. లేదు, ఇక ముందు నేనెన్నడు మీతో యుద్ధము చేయనని వాగ్దానము చేయుచున్నాను. దయాసాగరులు ఆ అమర్యాద శత్రవునకు స్వాతంత్రము ప్రసాదించిరి. అతడు తన మిత్రులతో కలిసి నేను ప్రపంచములో అందరి కంటే గొప్ప శత్రువు వద్ద నుండి వచ్చుచున్నానని చెప్పెను. *(బుఖారి కితాబుల్ మఘాజీ బాబ్ ఘజ్వ జాతురిఖా)*

గౌ॥శ్రో॥ ప్రపంచములోని ప్రతి చట్టము ప్రకారము మరణ దాడి చేయువారందరి శిక్ష మరణ శిక్షయే. కాని సయ్యద్నా ముహమ్మద్ సల్లం ఇటువంటి ఘోర నేరమునకు పాల్పడిన అవమానితున్ని కూడ క్షమించి ఒక ఆదర్శము, ఉదాహరణ నెలకొల్పిరి. ప్రవక్త అవమానము పేరున హత్య, రక్త పాత మాటలు మాట్లాడే ముస్లిములు దీనితో గుణపాఠము నేర్చుకోవలెను. ప్రవక్త కాలములో పెద్ద పెద్ద ప్రవక్త అవమానితులలో ఒక వ్యక్తి సమామ బిన్ ఉసాల్ యుండెను. ఇతడు యమామా నివాసి. బనూహనీఫ తెగలో ప్రముఖ నాయకుడు. సదా అమాయక ముస్లిములను హతమార్చుచుండేవాడు. ఒక సారి ముస్లిములు అతన్ని బంధించుటలో సఫలమైరి. నబీ కరీం సల్లం ఆ కాల సాంప్రదాయం ప్రకారము మస్జిద్ నబ్వీ ఆవరణలో ఒక దూలమునకు కట్టివేసి బంధించిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు ఉదయం నమాజ్ సమయమున సమామా దగ్గరికి వెళ్లేవారు. యోగక్షేమాలు అడిగిన తరువాత "సమామా ఇప్పుడు నీ ఆలోచన ఏమిటి" అనేవారు. సమామా ఇట్లు సమాధానమిచ్చేవారు. "ఓ ముహమ్మద్ (సల్లం) నాపై హత్యారోపణలు యున్నందున మీరు నన్ను హతమార్చినచో ఇందుకు మీకు హక్కు గలదు. కాని మీరు ఉపకారము చేసినచో నన్ను కృతజ్ఞునిగా పొందెదరు. మీరు పరిహారము తీసుకోదలచినచో నేను పరిహారము ఇచ్చుటకు సిద్ధముగా యున్నాను. మూడు రోజుల వరకు ఇదే ప్రశ్నోత్తరములు జరిగెను. మూడవ రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా అనుచరులను ఇట్లు ఆదేశించిరి. "సమామాను విప్పి వదిలిపెట్టండి!" అనుచరలు వెంటనే విడిచిపెట్టిరి. సమామా త్వర త్వరగా మస్జిద్ నుండి వెళ్లిపోయెను. ఇప్పుడతడు తన స్వస్థములనకు తిరిగి పోవునని అనుచరులు భావించుచుండిరి. కాని సమామా హృదయము జయించబడినదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుసుకొనిరి. అతడు సమీపములోని ఒక తోటలోకి వెళ్లి, అక్కడ స్నానము చేసి, శుభ్రమై తిరిగి వచ్చి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం

హస్తమున ఇస్లాంలో చేరి, ఇట్లు అభిప్రాయపడెను.

وَاللّٰہِ مَا کَانَ عَلَی الْاَرْضِ وَجْہٌ اَبْغَضَ اِلَیَّ مِنْ وَّجْھِکَ فَقَدْ اَصْبَحَ وَجْھُکَ اَحَبُّ الْوُجُوْہِ اِلَیَّ وَاللّٰہِ مَا کَانَ مِنْ دِیْنٍ اَبْغَضَ اِلَیَّ مِنْ دِیْنِکَ فَاَصْبَحَ دِیْنُکَ اَحَبَّ الدِّیْنِ اِلَیَّ وَاللّٰہِ مَا کَانَ مِنْ بَلَدٍ اَبْغَضَ اِلَیَّ مِنْ بَلَدِکَ فَاَصْبَحَ بَلَدُکَ اَحَبَّ الْبِلَادِ اِلَیَّ

*(బుఖారి కితాబుల్ మఘాజి)*

అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రమాణముగా! నా దృష్టిలో ఈ భూమండలంపై అందరికంటే ద్వేషమైన ముఖము మీ ముఖమే యుండెను. కానిప్పుడు దైవ ప్రమాణముగా! మీ ముఖము నాకు అందరికంటే ఎక్కువ ఇష్టమైనది, ప్రియమైనది. దైవ ప్రమాణముగా! నాకు అన్ని ధర్మములలో మీ ధర్మముతోనే ఎక్కువ ద్వేషముండెను. కాని నేడు మీ ధర్మమే అన్నిటికంటే ఎక్కువ ఇష్టమైనది. దైవ ప్రమాణముగా! మీ నగరమే అన్ని నగరముల కంటే అయిష్టమైయుండెను. కాని నేడు మీ నగరము అన్ని నగరముల కంటే ఎక్కువ ఇష్టమైనది.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి ఒక వ్యక్తి హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హును దూషించెను. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు మౌనముగా యుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే యుండిరి. వారు ఆశ్చర్యపడుచు హాస్యించుచుండిరి. ఆ వ్యక్తి ఎక్కువ దూషించడం మొదలు పెట్టినప్పుడు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు సమాధానమిచ్చిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసంతృప్తితో అక్కడి నుండి వెళ్లిపోయిరి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు కూడ వారి వెనుకనే వచ్చి, హుజూర్‌తో ఇట్లనిరి. అతడు నన్ను దూషించుచుండగా మీరక్కడే యుండిరి. నేను దూషనలకు సమాధానమిచ్చినప్పుడు మీరు అసంతృప్తితో వెళ్లిపోయిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

کَانَ مَعَکَ مَلَکٌ یَرُدُّ عَلَیْہِ فَلَمَّا رَدَدْتَ عَلَیْہِ وَقَعَ الشَّیْطَانُ

*(మిష్కాత్ కితాబుల్ ఆదాబ్ బాబుర్రిఫ్ఖ్)* అనగా ఓ అబూబకర్! దూషించువాని ఎదుట నీవు మౌనము పాటించినంత వరకు దేవదూత అతనికి సమాధానమిచ్చుచుండెను. కాని నీవు సమాధానమివ్వడం మొదలు పెట్టగానే షైతాన్ వచ్చెను. అందుకే నేను కూడ అక్కడి నుండి వచ్చేసితిని.

గౌ॥ శ్రో॥ పైన ప్రస్తావించిన సంఘటనలో నేటి యుగం ముస్లిముల కొరకు గొప్ప గుణపాఠము గలదు. సయ్యిద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి పట్ల కించపరిచేవారికి దేవదూతలు సమాధానమిత్తురని వారికి నమ్మకముండవలెను. అల్లాహ్ తఆలా వాగ్దానము وَاللّٰہُ یَعْصِمُکَ مِنَ النَّاسِ (అల్‌మాయిదహ్: 68) అనగా ప్రజల దాడుల నుండి అల్లాహ్ తఆలా వారిని రక్షించును. కాని బుద్ధిహీనులైన ముస్లిములు అసమంజస పద్ధతిలో అవమానితులకు సమాధానమివ్వడం మొదలు పెట్టినప్పుడు షైతాన్ చోరబడును. ఇస్లాంను అపనిందకు గురి చేయుటకు ప్రయత్నింతురు. అందుకే సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇటువంటి అవివేక ముస్లిములకు నచ్చచెప్పుచు ఇట్లు ఉపదేశించిరి.

"ఇటువంటి చర్యలకు పాల్పడేవారికి నచ్చజెప్పుమనే ఈ పద్ధతులను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనకు నేర్పించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సౌందర్యములను ప్రస్తావించుము. ప్రపంచానికి తెలియని అందమైన, ప్రకాశవంతమైన కోణములను ప్రపంచము ముందు ప్రస్తావించుము. ఓ అల్లాహ్! వీరిని ఈ చర్యల నుండి దూరముంచుము లేదా స్వయముగా వారిని శిక్షించుమని ప్రార్థన చేయవలెను. శిక్షించే దైవ పద్ధతులు యున్నవి. ఎవరిని ఏ పద్ధతిలో శిక్షించాలో అతడు మంచిగా ఎరుగును." *(ఖుత్బా జుమా 10 ఫిబ్రవరి 2006)*

وَآخِرُ دَعْوَانَا اَنِ الْحَمْدُ لِلّٰہِ رَبِّ الْعٰلَمِیْنَ

✡ ✡ ✡

# سلام بحضور سید الانام صلی اللہ علیہ وسلم

از حضرت ڈاکٹر میر محمد اسماعیل صاحب رضی اللہ عنہ

بدر گاہِ ذی شان خیر الانام    شفیع الوریٰ مرجع خاص و عام
بصد عجز و منّت بصد احترام    یہ کرتا ہے عرض آپؐ کا اک غلام
کہ اے شاہِ کونینِ عالی مقام
علیك الصلوٰة علیك السلام

حسینانِ عالم ہوئے شرمگیں    جو دیکھا وہ حسن اور وہ نورِ جبیں
پھر اس پر وہ اخلاق اکمل تریں    کہ دشمن بھی کہنے لگے آفریں
زہے خُلق کامل زہے حُسن تام
علیك الصلوٰة علیك السلام

خلائق کے دِل تھے یقیں سے تہی    بُتوں نے تھی حق کی جگہ گھیر لی
ضلالت تھی دُنیا پہ وہ چھا رہی    کہ توحید ڈھونڈے سے ملتی نہ تھی
ہوا آپؐ کے دم سے اس کا قیام
علیك الصلوٰة علیك السلام

محبت سے گھائل کیا آپؐ نے    دلائل سے قائل کیا آپؐ نے
جہالت کو زائل کیا آپؐ نے    شریعت کو کامل کیا آپؐ نے
بیاں کر دیئے سب حلال و حرام
علیك الصلوٰة علیك السلام

نبوت کے تھے جس قدر بھی کمال    وہ سب آپؐ میں جمع ہیں لامحال
صفاتِ جمال اور صفاتِ جلال    ہر اک رنگ ہے بس عدیم المثال
لیا ظُلم کا عفو سے انتقام
علیك الصلوٰة علیك السلام

مقدّس حیات اور مُطہر مذاق    اطاعت میں یکتا عبادت میں طاق
سوارِ جہاں گیر یکراں براق    کہ بگذشت از قصرِ نیلی رواق
محمدؐ ہی نام اور محمدؐ ہی کام
علیك الصلوٰة علیك السلام

علمدارِ عُشاقِ ذاتِ یگاں    سپہدارِ افواجِ قُدوسیاں
معارف کا اک قُلزمِ بیکراں    افاضات میں زندۂ جاوداں
پلا ساقیا آبِ کوثر کا جام
علیك الصلوٰة علیك السلام

సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ **123 వ జల్సా సాలాన** ఖాదియాన్ కొరకు **29,30,31 డిసెంబర్ 2017** (శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమయిన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, మనందరికి అల్లాహ్ ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్థనలు చేయుము, జజాకుముల్లాహ్ తాలా వ అహ్సనల్ జజా.

(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)